Regd. No. H. NL 18 విడిప్రతి 50 పైసలు శుక్రవారం 2-2-1979

Oxy - tetracycline
30 Ml
Manufactured by "Bacon Pharmaceuticals Bombay"
Available for trade enquiries Cotact pesonally.
N RAMARAO
District Manager for A. P.
259. Brindavan
Nellore-1.

జమీన్ రైతు

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్‌సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోను 649
రాధా థియేటర్ దగ్గర నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో దయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 5

రాష్ట్రంలో సంచలనం కల్గించిన వెంగళరావుగారి పునఃప్రవేశం!



మా రాజకీయ పరిశీలకుడు

శ్రీ జలగం వెంగళరావు రాజకీయ పునఃప్రవేశం రాష్ట్రంలో సంచలనాన్ని కల్గించింది. ఆయన రాజకీయాలలో తిరిగి ప్రవేశిస్తున్నట్లు ఆయనచేసిన ప్రకటన అప్రయత్నంగా హర్షాతిరేకాన్ని కల్గించింది. కాంగ్రెస్ ఐక్యతకు బ్రహ్మానంద రెడ్డిగారు సుముఖతను ప్రకటించినప్పుడు కాని, మరెప్పుడూ రాజకీయవాదులు ఇంతగా సంతోషించలేదు; ఈ వార్తను స్వాగతం చెప్పినట్లు మరెవరికీ చెప్పలేదు. దానికి కారణం ఒకటే-వెంగళరావుగారు తన నాలుగేళ్ళ ముఖ్యమంత్రిత్వంలో ఎంతోమంది హృదయాలను దోచుకొన్నారు. అనల్పమైన అభిమానులను సంపాయించుకున్నారు. ఒక సంవత్సరం అజ్ఞాతవాసానంతరం ఆయన తిరిగి రాజకీయాలలో ప్రవేశించడం పట్ల ఆనందం వ్యక్తం కావడానికి అదే కారణం.

ఒకసారి వెంగళరావుగారిని కలసుకొని మీరు మళ్ళీ రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటారా? బాగుంటుంది అని అంటే- 'పరిస్థితులు బాగ లేదు' అని మాత్రం అన్నాడాయన. అప్పటికి విమద్‌లాల్ కమీషన్ తీర్పురాలేదు, ఉభయకాంగ్రెస్‌ల ఐక్యతా కృషి ఇంత సుముఖదశకు చేరలేదు అధికారంలో లేని కాంగ్రెస్‌వాదులు నిరాశా నిస్పృహాలలో ఉన్న తరుణం అది. ఆ పరిస్థితి మారింది. వెంగళరావుమీద ఆరోపణలు రుజువుకాలేదని కమీషన్ తీర్పు ఇచ్చింది, ఉభయ కాంగ్రెస్‌ల ఐక్యత దగ్గరకొచ్చింది. వెంగళరావులాంటివాళ్ళు రాజకీయాల్లోకి రావటం అవసరమనే అభిప్రాయం కాంగ్రెస్‌వాదులలో ప్రబలమైంది, పరిస్థితులు అనుకూలించాయి; ఆ అనుకూల వాతావరణాన్ని వెంగళరావుగారు వుపయోగించుకున్నారు, అవకాశవాదిగా కాకుండా పెరిగిన ప్రతిష్ఠతో రాజకీయాలలో పునః ప్రవేశం చేశారు.

వెంగళరావుగారు అకస్మాత్తుగా ఢిల్లీకి పోయి ఇందిరాగాంధీని కలసుకున్నారు. ఉభయకాంగ్రెస్‌లలోని ఇతర నాయకులతోకూడా చర్చలు జరిపారు. చరణ్‌సింగ్ మళ్ళీ కేంద్ర మంత్రివర్గంలో చేరినదృష్ట్యా, ఉభయకాంగ్రెస్‌ల ఐక్యత అనివార్యమని, సమైక్య కాంగ్రెస్‌కు నాయకత్వం వహించడానికి ఇందిరాగాంధీ తప్ప మరొకరు లేరని శ్రీ వెంగళరావు ప్రకటించాడు. 6 వేది నుండి తాను రాష్ట్రమంతటా పర్యటిస్తున్నాననికూడా ప్రకటించాడు

వెంగళరావుగారి ఈ ఆకస్మిక నిర్ణయము, ప్రవేశించడంతోనే ప్రజల మధ్యకు పోతున్నానని ప్రకటించడమూ సహజంగానే అధికారవర్గంలో కొన్ని విస్మయాన్ని, కలవరాన్ని కల్గించి ఉంటాయి. ఆయన ప్రవేశపు వార్తకంటే, ఇందిరాగాంధీ పిలుపుపై ఆయన ఆమెను కలుసుకున్నారనేది మరింత ఆందోళన కల్గిస్తున్నది. మొదటే చెన్నారెడ్డి అంటే ఇందిరాగాంధీకి ఇష్టంలేదని, సమదిక సమయంలో ఆమె ఆయన్ను దింపివేస్తుందనే పుకారు గాలిలోవుంది. చెన్నారెడ్డిగారికికూడా ఇందిరాగాంధీ నాయకత్వంమీద విశ్వాసం లేదని ఒక అసందర్భపు వదంతికూడా ప్రచారంలో వుంది. ఈ వదంతులు వీరిద్దరిని వేరు చేయాలని విరోధులు పెట్టినవో, లేక కొందరి గొంతెమ్మ కోర్కెలో ఏమో

-కొరవ 7 వ పేజీలో

Fac. : Phone : 1013. Res. Phone : 1058.

విజయలక్ష్మి ఇండస్ట్రీస్‌కు గుర్తింపు

డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ అండ్ స్టేషనరి హైదరాబాద్‌వారు రేటు కాంట్రాక్టర్స్‌గా నిర్ణయించినారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వ డిపార్టుమెంట్సుకు మరియు ఇతర సంస్థలకు

" స్టీలు ఫర్నిచర్ "

సరఫరా చేయవలసియున్నది. కనుక మీకు కావలసిన ఫర్నిచర్‌కు ఈక్రింది వారితో వెంటనే సంప్రదించి సప్లయిపొందవలసినది.

Vijey

విజయలక్ష్మి ఇండస్ట్రీస్

ఫ్యాక్టరీ: వి. పి. ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆంధ్రకేసరి నగర్, నెల్లూరు-4.

షో రూమ్: నెం. 6, జె. వి. ఆర్. మునిసిపల్ బిల్డింగ్స్, ట్రంకురోడ్డు — నెల్లూరు-1.

VEEDOL
OILS & GREASES

"విడాల్ ఆయిల్స్"

మెస్సర్స్ టైడ్ వాటర్ ఆయిల్ కంపెనీవారిచే తయారుచేయబడినవి

ప్రత్యేకతలు:

- ఇంజను లైఫ్‌ను పెంచును
- ఇంజను సాఫీగా నడచును
- ఇంజను ఆయిల్ దీర్ఘకాలము మన్నికనిచ్చును
- 30-40-50-80-90-140 గ్రేడ్సులో దొరకును
- 1 లీటరు, 5 లీటర్లు ప్లాస్టిక్ టిన్నులలో దొరకును
- 20 లీటర్ల డ్రమ్ములలో దొరకును
- మోటారు సైకిళ్లకు, కార్లకు, బస్సులకు, లారీలకు సరఫరాచేయగలము
- అన్నిరకముల ట్రాక్టర్లకు, ఆయిల్ ఇంజనులకు సరఫరాచేయగలము
- ఫ్లషింగ్ ఆయిల్ దొరకును
- కటింగ్ ఆయిల్‌కూడా దొరకును. కార్లు మరియు జీపుల చేసిస్‌ను తుప్పునుండి కాపాడును. రేడియేటరు తుప్పుపట్టకుండాచేయును.

ఒకసారి వాడిచూడండి!

సంప్రదించండి:

M/s. గోకుల్ అండ్ కో.,

నెం. 6, పాతపోస్టాఫీసురోడ్డు (అనిత సినిమాహాలు ప్రక్కన)
నెల్లూరు-524003.

AMCO BATTERIES

STAY

STRONGER LONGER



AMCO POWER PLUS AUTOMOTIVE BATTERIES FOR

Tractors, Cars, Buses, Lorries and Motor Cycles



Main Dealers:

Messers:

M. G. Brothers

AUTOMOBILE DEALERS,
TOBACCO GARDENS, NELLORE
Phone: 306.

Branch: NAIDU BUILDINGS,
CHITTOOR Phone: 2686.

ఉన్నమాట—

సమితి ఎన్నికలు- జిల్లాలో పార్టీల, వర్గాల పరిస్థితులు

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలను గూర్చి ఆలోచించడం, ప్రారంభం ఆలస్యమేమీ చూలాకేదు అన్న సామెతవలెనే. దాన్ని సందేహం 'యుధాస్థచారి'ని పీడిస్తున్న ప్రశ్నలకాన్ని వెనకకు లాగుతున్నది. ఎందువల్లనంటే, ఏ. జి. వ., లేక ఏ సమితి లేక ఏ పంచాయతీ రిజర్వేషన్ ఇంకా నిర్ణయంకాలేదు. సమితి కొన్సిలర్లకు గ్రామాలవర్గాలు ఏర్పాటుకాలేదు. ఆఖరుకు పంచాయతీ సవరణ చట్టంకూడా జిల్లాలోని తదధికారులకు అందలేదు. అటువంటప్పుడు ఆ ఎన్నికలనుగూర్చి చర్చించడం ఆలోచించకుండా చూచీచేయకుండా సోమరింగం అని నామకరణం చేయడమేలాదా?

అయినా ఒక ధైర్యం; ప్రభుత్వం ఎన్నికలు చేయిలు ప్రకటించింది. అందువల్ల అవసర విధానాలు, కార్యక్రమాలు ఆ చేయులకు అనగుణంగా వరవడి అనుసరించక తప్పదు. కాబట్టి ఎన్నికలనుగూర్చి ప్రస్తావించుకోవడంలో తప్పులేదు అనే ధైర్యం ఏర్పడింది. మనప్రభుత్వం చేయులు ప్రకటించడం ఎంత, వీ మార్చుచేయడమెంత, ఒక ప్రభుత్వ ప్రజల మోహన పాలేయ దిమేగదా ఖర్చు అనే రెండవ అనుమానం వెంటనే తగులుకొంటున్నది. కాలాకాలం,

పార్టీలు అధికారికంగా అభ్యర్థులను నిర్ణయించకపోయినా, అనధికారికంగా మాత్రం చాలామట్టుకు చేలామణిలో వున్నట్టే! మళ్ళీగా అనధికారికంగానే కాననసభ్యులు గాని స్వతంత్ర అభ్యర్థులను ఎవ్వరో నిర్ణయించి పెట్టుకున్నారు; వారికి ముద్రవేయించడమొక్కటే తరువాయి! కొందరు కాననసభ్యులకు కొంత చిక్కు కూడా వుంది; అభిమానం అడ్డువచ్చి.

స్థానం పెక్కుమందికి చేయడం జరిగింది. జిల్లా బీసు సంగ్రహిస్తే ఎదుర్కొవలసి వస్తుంది. కడకు వీరమణప్పవారికే అభ్యర్థిత్వాలు ఇవ్వాయో కొత్తవారిని పరిస్థాయో ఇప్పుడప్పుడే చెప్పలేము. ఈ విషయంలో అనార్దనరెడ్డిగారి అభిప్రాయం వెల్లడవుతున్నాయో, వీటినిగూర్చి ఇప్పటి అలోచించడాలేదో, ఎవ్వడాలిస్తాడో, ఏంచేస్తాడో మాత్రం కూడా అందడంలేదు. జనార్దనరెడ్డిగారిలో వయసుకు మించిన పరిణతివుంది; సమస్యను అన్నికోణాలనుండి పరిశీలించే



ఆలోచించండి—
యోగ్యతకు
ప్రాధాన్యం ఇవ్వండి!

పండిత దృక్పథం; మంచిచెడును గమనించగలిగిన శీతకదృష్టి, విచక్షణాపటిమ వున్నాయి; చేసిన నిర్ణయాన్ని కాపాడుకో

—కొనవ 12 వ పేజీలో

కలియుగ ప్రత్యక్ష దైవ దర్శనం మహాశివరాత్రికి



మహిమాన్వితులు
భగవాన్ శ్రీ బాల యోగీశ్వరులవారి
దివ్యదర్శనం నిమిత్తమై మా ఆశ్రమమునుండి బస్సులు బయలుదేరును. దర్శనం చేసుకొనగోరు భక్తులు త్వరపడి టిక్కెట్లు రిజర్వు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము. వివరములకు: స్వామి వేంకటరమణాజీ.
16/1001, శ్రీ కె. వి. ఆర్. బిల్డింగ్స్, పొగతోట, నెల్లూరు-1.

Office of Superintending Engineer, I & PD.,
Irrigation Circle, Nellore-3.

CHIT TENDER NOTICE

No 11/78-79 Form of contract: L. S.

1) Name of work: Formation of Percelation tank, near Veeranakallu village in Kavali taluk, Nellore Dt.

2) Class of the contractor eligible to tender the work: Registered Class IV New and above.

3) Date of receipt of tenders: 24-2-79 upto 3 pm and they will be opened by 3-30p.m. on the same day.

4) Period of issue of tender schedules: 17-2-79 to 20-2-79 during office hours

5) Last date for receipt of applications with challans: 16-2-79 upto 5 p. m.

6) Cost of tender schedules: Rs. 52-00 in the shape of Challan under the head of Account 882 Cash Remittances to the account of the executive Engineer, I&PD., North Division Nellore-3.

7) Earnest money deqosit: Rs. 3,000/- in the shape of demand Draft of any schedule Bank.

8) Period of completion: Two months.

NOTE: Tender schedules will not be sent by Post and they should be obtained in person. Other details can be obtained during Office Hours on or before 16-2-79 in the above Office.

D. B. DUGGI REDDY
Superintending Engineer I&PD(I/C)
Irrigation Circle, Nellore-3

యథార్థవాది

సమితు వున్నారవ రాత అంతేగదా తెల్లారింది! కొండంత రాగమీసి తుమ్మితివెలో వదం పాడారుగదా! సమితుల సంగతి అట్టాదనే అనిపిస్తుంది ఎన్నికల్లో పార్టీ గుర్తులతో పోటీయుటకు ప్రభుత్వం నిర్ణయించిదిగదా, ఇకవాయిదా పడవనే ఉత్సాహం కలుగుతున్నది. అన్నీ అనుమానాలైతే ఇకముందుకు పోయేదేది?

జిల్లాలో పంచాయతీరాజ్ ఎన్నికలు సెగ ఇంకా ఎక్కలేదు. తేదీ ప్రకటిత మైందికాబట్టి పార్టీ ప్రాతిపదికగా ఎన్నిక అయ్యగుతుంది కబట్టి ఇక వుట్టబోతు దిపేది. అందులోనూ ఇందిరాకాంగ్రెస్ టిక్కెట్టు చట్టి ఎక్కువగా వుండబోతుంది. టిక్కెట్ చిగురడమంటే మంత్రిత్వావడమే కాబట్టి ఆశలు ఎక్కువగా వుండబోతుంది. ఇం. కాం. తర్వాత జనతా, మూడవది మార్క్సిస్టుపార్టీ. వ్యక్తులు వర్గాలకూడా పుష్కలమ్మ పార్టీలకు అతి తంగా సమీకరణకు అవకాశం వుండవని కూడా చెప్పవచ్చు. ఇందిరాకాంగ్రెస్ పద్ధతిగు సమితులకు పోటీపెట్టి తీరుతుంది. జనతాకూడా అభ్యర్థుల సంఖ్యలో చెనుకబడదు. జనతా అంటే ముఖ్యంగా అనంవారివర్గం అనుకోవచ్చు; కాసవ సహాధికారాన్ని పోగొట్టుకున్న ఈ వర్గం, పంచాయతీ రాజ్యాధికారానికి సర్వస్వం వొడ్డుతుంది. నా అందవా, జనతా అరేడు సమితులమీద తీవ్రంగా కేంద్రీకరించబోతుంది. పార్టీ బలంకంటే ఎక్కువా, ఆసంవారి వట్టువున్న సమితులలో మార్క్సిస్టులు రెండు సమితుల్లో తీకాన వచ్చు ఇక కాంగ్రెస్‌లో అంతర్యుద్ధాలు కనిసం మూడు సమితుల్లో విద్రోహ వ్యవహారంపాలుకాకుండవచ్చు. స్థూలంగా ఇదీ పరిస్థితి.

Office of the Superintending Engineer, I & PD,
Irrigation circle, Nellore-3.

Chit Tender Notice

(Food for work programme)

No. 13/78-79 Form of contract: L. S.

1. Name of works:
   1. Improvements to main drain from M. 2/0 to 2/5+330 in Kovur Tq, Nellore Dt.
   2. Improvements to main drain from M. 2/5+330 to 4/4 in Kovur Tq. Nellore Dt.
   3. Improvements to main drain fromM 4/4 to 6/4 in Kovur Tq. Nellore dt.
   4. Special repairs to Sydapuram Tank supply channel in Rapur Tq. Nellore dt.
2. Class of the contractor eligible to tender the work: Registerd class IV new & above
3. Date of receipt of tenders: For items 1 to 3: 24-2-79 upto 3 pm., For item 4: 28-2-79 upto 3 p. m. (tenders will be opened on the same day at 3-30 p. m.)
4. Period of issue of tender schedules: For items 1 to 3: 17-2-79 to 20-2-79, For item 4: 22-2-79 to 24-2-79 during office hours
5. Last date for receipt of applications with treasury chalan: For items 1 to 3: 16-2-79 upto 5 p. m. For item 4: 20-2-79 upto 5 p. m.
6. Cost of tender schedules: Rs 52 (For each item) Head of account "882 cash remittence P. w. III O. R, For items 1 to 3: to the account of the Executive Engineer, I & PD, North division, Nellore. For item 4: to the account of the Executive Engineer, I & PD., South division, Nellore.
7. Interest Money Deposit in the Shape of DD of any Scheduled Bank:

For Item No.	Amount
1	Rs. 1,660
2	2,800
3	2,660
4	3,700

8. Period of completion of works: 3 Months for all the individual works.

N. B:—For all the other details information can be had from the above office during office hours before the last date for receipt of aplications.

D. B. DUGGI REDDY
Suptg. Engr. (I/C) Irrn. Circle, Nellore.

యాదవ్ రాష్ట్రంలో ముసలం!

ఎవరో అన్నట్టు సంక్షోభాన్ని సృష్టించుకోవడంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి రామ్‌నరేష్ యాదవ్ కడు సమర్థుడుగా వున్నట్టున్నారు. ఆయన సమస్యల పరిష్కారంలో ఎంత అసమర్థుడో, వాటిని కల్పించుకోవడంలో అంత దిట్టగా కనబడుతారు. లేకుంటే ప్రశాంతంగా వున్న ఈ సమయంలో కొందరు మంత్రులను నిలువునా తొలగించి ముసలాన్ని తెచ్చుకుంటారా?

యాదవ్ నలుగురు మంత్రులను తొలగించారు; అందులో ఇద్దరు క్యాబినెట్ స్థాయి, ఇద్దరు డిప్యూటీ మంత్రులు. డిప్యూటీ మంత్రులిద్దరూ జనసంఘీయులు, క్యాబినెట్ మంత్రుల్లో ఒకరు తనపార్టీకే చెందిన బి. ఎల్. డి. వారు. ఈ సంఘటనలో జనతాలోని అన్నిపార్టీలవారు యాదవ్‌కు ఎదురు తిరిగారు. బి.ఎల్.డి., జనసంఘం, పాతకాంగ్రెస్ వర్గాలవారు ఆయనమీద అవిశ్వాసం ప్రకటించాలని చూస్తున్నారు. పార్టీ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు. పాలక పార్టీలోని అన్నివర్గాలకు చెందిన వంద మంది శాసనసభ్యులు ఈ సందర్భంలో గవర్నరుకు ఒక నివేదిక కూడా సమర్పించారు. ఒక్క జనసంఘానికే 96 మంది సభ్యులున్నారు; బి. ఎల్. డి. పాతకాంగ్రెస్‌లలో యాదవ్ వ్యతిరేకుల సంఖ్య తక్కువకాదు. వీళ్ళందరూ కలిస్తే, యాదవ్ మంత్రివర్గం వుంటుందా పూడుతుందా అనేది సందేహాస్పదం. ఉత్తర ప్రదేశ్ యాదవకులంలో ముసలం పుట్టిందనుకోవాలి!

రామ్‌నరేష్ యాదవ్ ఇటువంటి సంక్షోభాన్ని సృష్టించుకోవడం ఇది మొదటి తడవకాదు; ఇదివరకు కూడా ఒక మంత్రిని ఇంటికిపంపి, అంతకితగిలి, పార్టీ అగ్రనాయకుల జోక్యంతో దావు దప్పి కన్ను లొట్టపోయినట్లు బయటపడ్డారు. ఆ ఉదంతం తర్వాత ఎట్లనో పార్టీలో ఆయన విశ్వాసం పొందగలిగారు. అధికారంలో, ఈసారి నలుగురిని తొలగించి, ఏ పరిణామానికైనా సిద్ధమేనని తొడలుకొడుతున్నాడు.

ఎవరి అండ చూసుకొని ఈయన ఇంత తెంపరపాటుగా వ్యవహరిస్తున్నాడో తెలియదు. బహుశా చరణ్ సింగ్ ఉప ప్రధాని అయ్యాడుకాబట్టి, ఇంక తనకు భయంలేదనుకొని వుండవచ్చు. కాని ఆ విధంగా అనుకోవడం అవివేకమే అవుతుంది.

అసలు యాదవ్ అంతటి అసమర్థుడైన, అవ్యక్తుడైన ముఖ్యమంత్రి మరొకడు లేడనే కీర్తిని సంపాదించుకున్నాడు. పరిపాలనానుభవంలేదు, పాలనాదక్షత లేదు. కూడగట్టుకునే చాతుర్యంలేదు, సమర్థించుకునే శక్తిలేదు, క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనే స్థైర్యంలేదు. అందువల్లనే దేశంలోని పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ మతకలహాలతో, అరాజకశక్తుల స్వైర విహారంతో కల్లోలితంగా వుంటుంది. పంత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాండ్ల విహారరాజ్యమై, విధ్వంసకరంగమై నెలలపర్యంతం మూతబడింది. అలీఘర్, వారణాసి, లక్నో వగైరా నగరాలు మతమారణహోమంతో సంక్షుభితమైపోయాయి. రాష్ట్రంలో కాంతిభద్రతలే కరవైపోయాయి. అంతేకాదు, ఔన్నత్యపాలన కూడా లోపభూయిష్టమనే చెడ్డపేరు వచ్చింది. అటువంటి రామ్‌నరేష్‌యాదవ్ ఇంతకాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడంటే, కేవలం చరణ్ సింగ్ ఆదరణ అండవల్లనేననుకోవాలి. అటువంటి ముఖ్యమంత్రి తన సహచరుల, పార్టీసభ్యుల వ్యతిరేకతను కూడా కొని తెచ్చుకుంటే, దాని పరిణామం ఎట్లా వుంటుందో వూహించుకోవచ్చు.

రాజకీయంగాకూడా యాదవ్ అవివేకంగా ప్రవర్తించాడనే చెప్పాలి. పార్టీ అనిశ్చితస్థితిగా పరిణమించిన చరణ్ సింగ్ వ్యవహారం సామరస్యంగా పరిష్కారమై, విచ్ఛిన్నతా ప్రమాదంనుండి జనతాపార్టీ ఇప్పుడే బయటపడి పోతుండగా ఒక కట్టుబాట్లు విధించింది. అటువంటి సమయంలో యాదవ్ పార్టీలో మళ్ళీ చిచ్చుపెట్టాడనే చెప్పాలి. ఉత్తరప్రదేశ్ రాజకీయాలు జాతీయస్థాయిలో పార్టీపై చెడు ప్రభావాన్ని కల్గించక తప్పదు. ఉత్తరప్రదేశ్‌లో తమపార్టీ అవమానానికి గురిచేయబడితే, ఆ రాష్ట్ర పార్టీ ఎదురుతిరిగితే, దేశ స్థాయిలోని జనసంఘం పూరుకోదు. లక్నోలో ప్రతిష్ఠంభన ఏర్పడితే ఢిల్లీకి కూడా ఏర్పడక తప్పదు. ఈ పరిణామాలను, ప్రమాదాలను యాదవ్ ఇసుమంత కూడా వూహించినట్లులేదు. అతడుకు పార్టీ అగ్రనాయకుల తెలపాలనే సాహసం

జనతా దైనిక్ (?)

మర్యాదకూడా తెలిసినట్లులేదు. పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ కూడా యాదవ్ చర్యను గర్హిస్తున్నాడంటే, దాన్నిబట్టే తెలుసుకోవచ్చు.

ఉత్తరప్రదేశ్‌లో, రాజకీయ ప్రతిష్ఠంభన ఏర్పడి, శాసనసభరద్దయితే, బహుశా పార్టీ వ్యతిరేకులకు సంతోషదాయకంగానే వుంటుంది. కాని పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ అటువంటి అస్థిరతకు గురికావడం దేశానికికూడా మంచిదికాదు. యాదవ్ సృష్టించిన ఈ ముసలం ఆ రాష్ట్రాన్ని, ఆ పార్టీని ముంచకముందే సమసిపోగలదని ఆశిద్దాము. ★

వ్యావహారికభాషపై గ్రాంథికంలో...?

ఎస్. వి. యూనివర్సిటీ డిగ్రీ రెండో సంవత్సరం తెలుగు పాఠ్యపుస్తకంలో గిడుగు రామమూర్తి పంతులు, గురజాడ అప్పారావు వంటి మహనీయుల రచనలు ఉన్నాయి. ఎంతో సంతోషించవలసిన విషయం ఇది. వ్యావహారిక భాషోద్యమానికి ఆద్యులు, పట్టుగొమ్మలు అవదగిన ఆ ఇద్దరి రచనలను యువతరానికి అందజేయడం అభినందనీయం.

అతే వారు ఏ ఉద్యమానికై జీవితాలను అంకితంచేశారో దాన్నే విశ్వవిద్యాలయాధికారులు చిన్నచూపు చూస్తున్నారు. "వ్యావహారిక భాషా ప్రాముఖ్యాన్ని గ్రాంథికభాషలో వ్రాయుము" అని పరీక్షల్లో ప్రశ్నలు అడుగుతున్నారు. ఇది ఎంత అర్థరహితమో, ఎంత హాస్యాస్పదమో ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. అంతేకాదు, వ్యావహారిక భాషావాదులైన ఆ మహనీయులను ఇది ఒక విధంగా అవమానించడమే అవుతుంది. తెలుగుజాతి వైతాళికులమీద మన విశ్వవిద్యాలయాలకు ఏపాటిగౌరవం ఉందో ఇదొక చిన్న ఉదాహరణ.

కావలి —కె. శ్రీనివాసరావు

జనవాణి

పాతసినిమాలు- వినోదపుపన్ను

మళీపూసలనదగిన పాత సినిమాలు అనేకం ఉన్నాయి. దాదాపు ముప్పయ్యేళ్ల క్రితం రామబ్రహ్మం, బి. ఎన్, కె. వి. తదితర కళాబ్రహ్మలు సృష్టించిన అపురూప చిత్రాలను చూడడానికి ఈతరంవారు నోచుకోలేకున్నారు. మాలపిల్ల, రైతుబిడ్డ, దేవత, వేమన, పోతన, స్వర్గసీమ ...ఇలా ఎన్నోఉన్నాయి. అవి ఇప్పుడు ఏ థియేటర్‌లోనూ విడుదలకావు. ఒకవేళ ఎవరైనా సాహసించి తెప్పిస్తే వాటి మీద వినోదపుపన్ను భారం వెయ్యడం ఏమి న్యాయం?

1952 నాటి వినోదావారి 'దేవదాసు'నే తీసుకోండి. ఆ చిత్రం ఇప్పటికి వినోదపు పన్ను క్రింద ఎన్ని లక్షలరూపాయలు చెల్లించి ఉంటుందో ప్రభుత్వానికే తెలియాలి. పాతికేళ్ల దాటినా ఇంకా ఆ చిత్రం మీద వినోదపు పన్ను వెయ్యడం భావ్యమా?

పాతికేళ్లనో, ముప్పయ్యేళ్లనో ఒక గడువుపెట్టుకొని, అంతకుమునుపు విడుదలైన చిత్రాలకు వినోదపుపన్ను మినహాయిస్తే బాగుంటుంది. అట్లాంటి పాత చిత్రాల్లో జీవం వచ్చేది, మెచ్చేది తప్ప మిగతా చిత్రాదివారం ఆటకాలక్షేపంగా, అనాదరణ పొందిన పాత చిత్రాలను తక్కువ ధరకు చూపడం సమంజసమే అవుతుంది.

నెల్లూరు —పోలూరు దేవమణి

ఆర్. టి. సి. ఆగడం

ఆర్. టి. సి. బస్సుల ఆగడాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి; అడ్డూ అదుపు లేకుండాపోతున్నాయి. పాత్ మోహల్లానుంచి నెల్లూరు రావడానికి ఆర్. టి. సి బస్సులో టిక్కెట్టు ఒకరూపాయి. ఈ మధ్య ప్రయాణికులనుండి 1-20 వసూలు చేస్తున్నారు, ఇదేమని అడిగితే రూపాయి టిక్కెట్టు లేవు. డిపోలో ఫిర్యాదు చేసుకోండి అని జవాబి

—కొరవ 12 వ పేజీలో

ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

TENDER NOTICE

No 1/79/AEE/Civil, Dt 29-1-79

Separate sealed tenders in the prescribed form are invited from the Registered contractors by the under signed for the following works upto 16-00 hours on 1-3-79. and will be opened at 16.00 hrs.. on the same date.

1 supply of 10 mm. to 12 mm. size hard granite machine crushed metal from quarries at Marrichetlapalem near Chimakurthi of Ongole Taluk or from Pallavaram (Tamilnadu) or any other nearest quarry where machine crushed is available to P. S. C. C. Pole Centre at Nellore.

Copy of the tender specifications can be had from the Office of the Superintending Engineer/ Operation/Andhra Pradesh State Electricity Board/ Nellore from 22-2-79 to 28-2-79 during the office working hours on remittance of Rs. 10-40 paise per each specification by way of crossed Demand Draft in favour of Accounts Officer/Expenditure, Andhra Pradesh State Electricity Board, Nellore - 524003 payable at State Bank of India, Nellore.

The cost of the specification paid is not refundable under any circumstances. Board is not responsible for postal delays. Telegraphic orders will not be accepted.

V. V. REDDY,

Superintending Engineer Operation, Nellore.
Telephones: 398 & 713 Telegrams: Operation

గాంధీజీ : అంబేద్కర్

'ఈనాడు దళితవర్గాలు అనుభవిస్తున్న రాయితీలు, ప్రయోజనాలు అంబేద్కర్ ఉద్యమాల ఫలితమే' నన్నారు శ్రీ బి. పిచ్చయ్య (జనవరి 26). అది పూర్తి నిజం కాదు.

ఇప్పుడు దళితవర్గాలకిచ్చిన రాయితీల వెనుక అంబేద్కర్ ఉద్యమాలతోపాటు హరిజనులమీద పానభూతితో వారి అభ్యున్నతికోసం ఎందరో మహానాయకులు చేసినకృషికూడావుంది. అసలు, మనదేశానికి స్వాతంత్ర్యం రాకుంటే హరిజనులకు ఈ రాయితీలెక్కడివి? అట్లాగే గాంధీజీ హరిజనులకేమి చేశాడు అని ప్రశ్నించుకోవడం ఆత్మవంచన అవుతుంది. గాంధీజీ వల్లనే ఈనాడు అంటరానితనం ఒక ద్రోహంగా పరిగణనలోకివచ్చింది. ఆయన నడిపిన ఉద్యమాలవల్ల హరిజనులకు రాయితీలు వచ్చి వుండకపోవచ్చు. అయితే ఇప్పుడు అగ్రవర్ణాలతో సమానంగా హరిజనులు అనుభవిస్తున్న సాంఘిక అంతస్తు గాంధీజీ ఉద్యమాల ఫలితమేనని చెప్పవచ్చు. ఆరోజుల్లో గాంధీజీ మద్దతు లేకుంటే హరిజన ఉద్యమాలు విజయవంతమయ్యేవా? గాంధీజీ పానభూతి, అంబేద్కర్ ఉద్యమాలవల్లనే

—కొరవ 12 వ పేజీలో

మేము-మీరు

Golden Opportunity

A Valuable Property opposite Jai Andhra Park very near Trunk Road, now occupied by M/s. Industrial Engineers, Nellore is For Sale. For Details Please Contact—

J. Bhakthavathsala Rao,

221, Govindappa Naick Street,

MADRAS-1

No Brokers Please. Phone : 30471

ట్రంకురోడ్డు కూడలిలో బిల్డింగ్ బాడుగకు

నెల్లూరు ట్రంకురోడ్డు కూడలిలో ఇండియన్ బ్యాంకు ఎదురైన (సెం. బ. సెంట్రల్ బ్యాంకు ఎదురుగా) నిర్మించబడుతున్న బిల్డింగ్‌లో 2వ అంతస్తు ఆఫీసులకు కేటాయించియున్నాము. కావలసినవారు ఈ క్రిందివారిని సంప్రదించవలెను.

బి. మల్లికార్జున్,
రవివంద్రా కన్సల్టెంట్సు
16/43 బృందావన్-నెల్లూరు.
ఫోన్సు: 684, 405 & 1980

ఒంగోలు

షష్టిపూర్తి వేదిక

28వ తేది, ఒంగోలు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి షష్టిపూర్తి మహోత్సవాలు ఊరూరా జరుగుతున్నాయి; ఒకదాన్ని మించి మరొకటి పోటా పోటీలుగా జరుగుతున్నాయి; అడంబరం, అట్టహాసంతో జరుగుతున్నాయి; 19 వ తేది జరిగిన నెల్లూరు వ్యవహారం స్వయంగా తిలకించారు. ఈవారం ఒంగోలు మహోత్సవం మన్నటించుకొందాం!



ప్రజలు ప్రేమతో సత్కరిస్తుంటే ఇతరులు విమర్శించడం దేనికి?

ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డి షష్టిపూర్తి మహోత్సవాలు ఊరూరా జరుగుతున్నాయి; ఒకదాన్ని మించి మరొకటి పోటా పోటీలుగా జరుగుతున్నాయి; అడంబరం, అట్టహాసంతో జరుగుతున్నాయి; 19 వ తేది జరిగిన నెల్లూరు వ్యవహారం స్వయంగా తిలకించారు. ఈవారం ఒంగోలు మహోత్సవం మన్నటించుకొందాం!

నెల్లూరు తర్వాత గుంటూరులో షష్టిపూర్తి, తులాభారం పూర్తిచేసుకొని ముఖ్యమంత్రి దంపతులు సకుటుంబ సపరివారంగా, మంత్రివర్గ సహచరుల సమేతంగా 28 వ తేది ఒంగోలు చేరారు.

జిల్లా రెడ్డిసంఘం ఆయనకు ఘనస్వాగతం ఏర్పాటుచేసింది. అక్కడినుంచి ముఖ్యమంత్రి వేణుగోపాల్ పాగర్ గెస్ట్‌హౌస్‌కు తరలి వెళ్ళారు. అక్కడ శాసనసభ్యులు ముఖ్యమంత్రి దంపతులు అరటిపండ్లు పరిచి స్పీకర్ శ్రీ దివి కొండయ్యచౌదరి, మంత్రి ద్వయం శ్రీ ఓబులరెడ్డి, గోపాలరామస్వామి ముఖ్యమంత్రి దంపతులను పూలమాలలతో కృతుని చేసి స్వాగతించారు. ముఖ్యమంత్రి వరివారం కాసేపు సేద తీర్చుకొంది.

తర్వాత అద్దంకి బస్టాండు నుండి ఉత్సవం. అక్కడ సర్వాలంకార శోభితమైన పూలరథం ఒకటి వేదిష్టించింది. ముఖ్యమంత్రి దంపతులు అరథం పరివేష్టించగానే ఉత్సవం ప్రారంభమైంది. ఆయన్ను మున్సిపల్ ఓపన్ ఎయిర్ థియేటర్ వరకు ఈ ఊరేగింపు కొనసాగింది. వేలాదిగా ప్రజలు రోడ్డుకిరువైపులా నిలబడి జేజే నినాదాలు పలికారు. మందు గుండు సామగ్రి ప్రేలడుతో ఒంగోలులో దీపావళి మళ్ళీవచ్చిందా అన్నించింది. కళ్ళు తిరిగేలాంటి విద్యుద్దీపాలంకరణల్తో స్వాగత తోరణాలూ ఒంగోలు పట్టణ సౌభాగ్య పరిస్థితిని కాసేపు మరుగుపరచాయి.

అనంతరంసభ. ఆవరణం పట్టనంతగా ప్రజాప్రభువు వచ్చిపడింది సభ ముగిసే వరకు ఒక్కపిట్ట కదలలేదు. ప్రసంగాలు ఒక్క మాట పొల్లుపోకుండా విన్నారు. స్పీకర్ శ్రీ దివి కొండయ్యచౌదరి సభను అధ్యక్షించారు. జిల్లాశాసనసభ్యులు, పుర ప్రముఖులు, సంస్థలు ముఖ్యమంత్రిని పూలమాలలతో ముంచెత్తారు.

శ్రీ చౌదరి తన అధ్యక్షోపన్యాసంలో వ్యక్తిపూజలను మొత్తగా మందలించారు: "నేను ఏ పార్టీకి చెందినవాడినికాను. ఈ ఉత్సవాలలో నేను సాధారణ పౌరుడిగా మాత్రమే పాల్గొంటున్నాను చెన్నారెడ్డి ఈ ప్రజాదరణ ముఖ్యమంత్రి అయినందువల్ల పడ్డదికాదు ఆయన అదినుంచి ప్రజాజీవితంతో అనుబంధం పెనవేసు

-కొనవ 8వ పేజీలో

షష్టిపూర్తి విమర్శకులకు ముఖ్యమంత్రి సూటిప్రశ్న

ప్రళయం నుంచి ప్రగతికి

ఆంధ్రప్రదేశ్‌లోని తుఫానుకు గురైన కోస్తా జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో ఈనాడు పచ్చని పంట చేలు బాలభానుని వెచ్చని కిరణాల గిలిగింతలకు కళకళలాడుతూ లాస్యం చేస్తున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బాగా దెబ్బతిన్న ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నది.

బహువిధాలైన పునరావాస కార్యక్రమాలు ప్రారంభంకావడంతో బాధితులలో అలముకున్న విషాదచ్ఛాయలు క్రమంగా విడిపోయి వారిలో ఆశాకిరణాలు వెల్లివిరుస్తున్నాయి.

"ఇళ్లు లేని వారికి ఇళ్లు" అనేది ఇంకొంత మాత్రం నినాదం కాదు. ఈ నినాదం కార్యరూపం ధరిస్తున్నది. నిర్మించ తలపెట్టిన 20,000 ఇళ్లలోనూ 13,000 ఇప్పటికే పూర్తయ్యాయి. వీటి నిర్మాణానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి, వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి సహాయం అందుతూంది. తిరం పొడువునా తుఫాను రక్షక భవనాల నిర్మాణానికి ప్రాముఖ్యత నిస్తున్నాము.

ప్రళయానికి గురైన తీరప్రాంతం, ముమ్మరంగా జరిగే ఈ గృహనిర్మాణ పునరావాస కార్యక్రమాల ఫలితంగా తిరిగి ప్రగతి పథంలో అడుగెడుతూంది.

డైరెక్టర్ జెనరల్,

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

35/78 79.

చెరకు సాగు- ఆధునిక పద్ధతులు

ప్రపంచంలో చెరకుపైన ఎక్కువ దిగుబడివచ్చే దేశాలు హవాయి, జావా పెరూ. ఈ దేశాలలో చెరకు దిగుబడి సరాసరి హెక్టారుకు 140 నుండి 170 టన్నుల వరకు వున్నది. ఆఫ్రికా ఎకరానికి 55 నుండి 70 టన్నుల దిగుబడి. కాని మనదేశంలో చెరకు దిగుబడి యెకరానికి 15 నుండి 30 టన్నులమాత్రమే. ఆదేశాలలో చక్కెర దిగుబడి యెకరానికి 6 నుండి 8 టన్నులు. కాగా మనదేశంలో చక్కెర దిగుబడి 1 1/2 టన్నుల నుండి 3 టన్నులు మాత్రమే. 19 వ శతాబ్దంలో ప్రపంచ దేశాలు కూడా మనవలె తక్కువ దిగుబడిలో వుండినాయి. కాని 1840 వ సంవత్సరం నుండి 1930 వరకు చెరకు పరిశోధనకు లక్షలకులక్షలు వ్యయంచేసి క్రొత్త క్రొత్త చెరకు రకాలు కనిపెట్టి, వ్యవసాయ పద్ధతులను క్రొత్తరీతిలో రూపొందించి వారి దిగుబడిని రెట్టి వుగా చేసి కొన్నారు.

మన దేశంలోకూడా అనేక చెరకు పరిశోధనా కేంద్రాలు నెలకొల్పబడినవి. క్రొత్తక్రొత్త రకములు కనుగొనబడుతున్నవి. తక్కువ ఖర్చులో వ్యవసాయ పనులు చేయగల ఆధునిక వ్యవసాయ పనిముట్లు తయారుచేయబడుతున్నవి. ఎరువులవేసే పద్ధతులలోను, బీడులు తెగుళ్లను నివారించే విషయంలోను, అనేక పరిశోధనలు జరుగుతున్నారు తగువైన సలహాలు ఇస్తున్నారు.

కాబట్టి మన చెరకు దిగుబడినైతేనేమి, పంక్కర దిగుబడినైతేనేమి యిక్కువ చేయ వలెనంటే గమనించవలసిన ముఖ్య విషయములు కొన్ని వున్నాయి.

భూమి తయారుచేసి గాళ్ళుకొట్టేపద్ధతి

తూప్పు పడమరగా గాళ్ళు కొట్టడం.

సి. వి. రమణయ్య
ప్రోమెనేడర్-చిత్తూరు చక్కెరఫ్యాక్టరీ.

గాడి వెడల్పు 16 అం., లోతు 8 అం., దిమ్మ 24 అంగుళములు వుండవలెను. ఇట్లు త్రవ్వినపుడు గాడికి గాడికి మధ్య 40 అం. దూరము వుంటుంది. గాడిలో 4 అం. లోతు మట్టిని కలియబెట్టి చేతనైనవు గాని కంపోస్టు ఎరువుగాని వేసి బాగా కలియబెట్టవలయును. దీనివలన తక్కువ కలుపు, తక్కువ నీరు, ఎక్కువ పంట త్వము వుంటుంది.

చిత్తనము

మన ప్రాంతానికి అనువైన చెరకు రకములు-

-కొనవ 8వ పేజీలో

నెల్లూరు కబుర్లు

విలేకరుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు 9 తేది ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో వస్తారని అనధికార వర్తమానం. ఆ ఉదయం 9 గంటలకు కోవూరు చక్కెరఫ్యాక్టరీకి ఆయన ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రితో మంత్రులు శ్రీ జనార్దన రెడ్డి, శ్రీ కె.వి. నరసప్పకూడా వస్తారు.

, , ,

సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ అగిశం వీరప్ప 4 తేది ఉదయం వస్తారు. వెనుకబడిన తరగతుల సభ ఆ సాయంత్రం వెళ్తారు.

అపూర్వగౌరవం

ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి నుంచి పరమ విశిష్ట సేవాపతకాలు పొందిన 14 మంది సైనిక దళాధికారులలో లెఫ్టినెంట్ జనరల్ బిరదవోలు దుర్గాప్రసాదరావుగారొకరు. ఆయన నెల్లూరీయుడు.

దుర్గాప్రసాద రావుగారు వి. ఆర్. హైస్కూలులో, తర్వాత వి.ఆర్.కాలేజిలో చదివారు. ఇంటర్మీడియెట్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయానికంతటికి ప్రథములుగా కృతార్థులయ్యారు. తర్వాత ఎం.బి.బి.ఎస్. చదివి, సైన్యంలో డాక్టర్ అయ్యారు. ఒక్కొక్క మెట్టూ ఎక్కి, స్వయంప్రతిభతో రాణించి, గుర్తింపు పొంది, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ అయ్యారు. ఇప్పుడాయన సికిందరాబాదులో ఉన్నారు. ఇంగ్లీషులో డాక్టరేట్ పొంది, ప్రొఫెసర్‌గా పనిచేసి రిటైరైన శ్రీ నల్వేపల్లి రామారావు అల్లుడు ఈయన.

పరమవిశిష్ట సేవాపతకం అన్నది అరుదైన, అపూర్వమైన గౌరవం. సైన్యంలో అత్యంత విశిష్ట సేవచేసిన ఏ కొద్దిమందికో అది లభిస్తుంది. ఆ పతకం పొందడంకంటే మించిన గౌరవం, ధన్యత లేదు సైన్యాధికారులకు. అంతటి విశిష్ట గౌరవం ఒక నెల్లూరీయుడికి లభించడం మనందరికీ సంతోషదాయకం, గర్వకారణమున్నూ. దుర్గాప్రసాదరావు గారికి మా అభినందనలు.

అకాడమీ అధ్యక్షత

ఆం ప్ర. సాహిత్య అకాడమీకి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మేము మొదట్నే చెప్పినట్లు, ఆయనకు పోటీ గీటీ ఏమీలేదు. అప్రయత్నంకాదుగదా, కనీసం ఊహకూడాలేదు. సభ్యుల్లో హెచ్చుతక్కువ సగం మంది ఆయన నామినేషన్ దాఖలు చేశారు- అహమహమిక అంటూ! ఆయనదితప్ప మరొక నామినేషనంటూ రాలేదు.

అకాడమీ స్థాపనాదిగా గోపాలరెడ్డిగారే అధ్యక్షులుగా ఉన్నారు. 1962 లో విశిష్టసభ్యులుగా రిటైరవుతారు. దాంతో అధ్యక్షస్థానంకూడా విరమించుకొంటారు. బహుశా ఇంత ఎక్కువకాలం అధ్యక్ష పదవిలో వున్నవారు దేశం మొత్తంమీద మరొకరు ఉండరేమో!

ఈసారి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఉపాధ్యక్షుడయ్యారు; ఆయన స్థానంలో కార్యదర్శిగా శ్రీ ఇరువెంటి కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. కృష్ణమూర్తి హైదరాబాదులో యువభారతిని సమర్థంగా నిర్వహించిన కార్యదక్షుడు. సహాయకార్యదర్శిగా వరంగల్లు శ్రీ పేర్వారం జగన్నాథం ఎన్నికయ్యాడు. ఈయన మన ఎన్. పి శ్రీ పి. రాములు సోదరుడు. ఈసారి అకాడమీకి చాలామంది యువకులు, ఆధునిక స్పృహ కల్గినవారు వచ్చారు.

పరిశ్రమల మంత్రి

పరిశ్రమల మంత్రి శ్రీ కె.వి. నరసప్ప 25 తేది వచ్చి, చక్కెరఫ్యాక్టరీ చూచి, ఆంధ్ర ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్టెంట్ ఆర్గనైజేషన్ వారి మూడు రోజుల సదస్సును ప్రారంభించి వెళ్ళారు.

వి. ఆర్. కాలేజికి కరెస్పాండెంట్ శ్రీ బి. గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి నరసప్ప- ఉగాదినాటికి రాష్ట్రంలో నెలకొల్పబోయే జిల్లా పారిశ్రామిక కేంద్రాలలో నెల్లూరుకూడా వుందని చెప్పారు.

పరిశ్రమల శాఖ మంత్రి అనేవాడు నెల్లూరుకు వచ్చి పదకొండేళ్ళయింది. అందువల్లనేనా మన పారిశ్రామికాభివృద్ధి గొర్రెతోక మాదిరి ఉంది?

ఇంతకూ ఈసదస్సువల్ల మనకు కల్గే మేలేమిటో అర్థంకాలేదు.

జవహర్ భారతి స్వయంవరం

ఎట్టకేలకు కావలి జవహర్ భారతి స్వయంవరం ఫలించింది; దాన్ని భరించే వాడు దొరికాడు. ఆయన ఎవరోకాదు- ఒకప్పుడు జవహర్‌భారతిలోనే లెక్చరర్‌గా వుండి వెంకటగిరి విశ్వోదయ స్థాపనతో వారి పిలుపుమీద దానికి ప్రిన్సిపాలై, కొన్నేళ్ళ తర్వాత ఆ కాలేజి వివాదాలవల్ల తిరిగి జవహర్‌భారతికే వచ్చి, మళ్ళీ కొన్నేళ్ళ తర్వాత వెంకటగిరికి ప్రిన్సిపాలై, దాన్ని ప్రభుత్వం తీసుకొన్న తర్వాతకూడా ప్రిన్సిపాల్‌గానే కొనసాగుతున్న శ్రీ వై. వి. దలపతిరావు.

జవహర్‌భారతి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎం. వర్ధాభిరామరెడ్డి రిటైర్మెంట్ విషయం ఎటూ తేలకపోవడం, ఈ లోగా ఇన్‌చార్జి అనే మూణ్ణాళ్ళ ముచ్చటకు ఎవరూ ముచ్చటపడి ముందుకు రాకపోవడంతో, కరకు ఈముళ్ళకిరీటం దలపతిరావుగారిమీద పెట్టారు. ఆయన సమర్థుడు అనుభవజ్ఞుడు, పాలనాదక్షుడు. కాబట్టి జవహర్‌భారతిని గట్టు ఎక్కించగలడనే అనుకొంటాము. అసలే ఈ ఏర్పాటు ఒక్క సంవత్సరానికేనట. ఆ తర్వాత మళ్ళీ స్వయంవరమే జరుగుతుందో, లేక దలపతిరావుగార్నే కొనసాగిస్తారో చూడాలి. అది దలపతిరావుగారి దక్షతమీద ఉంటుంది.

వి. ఆర్. కాలేజి గొడవ

వి. ఆర్. కాలేజి కామర్సు లెక్చరరు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని 24తేది కాలేజి కమిటీవారు సస్పెండ్ చేశారు. కారణాలు చాలా ఉన్నట్లున్నాయి. క్లాసులకు సరిగా పోకపోవడంవంటివైతే వి. ఆర్. కాలేజి సర్వసాధారణమేననుకోండి; అంతకంటే పెద్ద కారణాలతోనే సస్పెండ్ చేసినట్లున్నారు.

అసలే వి. ఆర్. కాలేజి స్టాఫ్ అసోసియేషన్ కార్యవర్గం, 'ఆస్టా' కేంద్రసంఘ సభ్యులు ఈసస్పెన్షన్ను నిరసిస్తుతీర్మానాలు చేశారు. రామచంద్రారెడ్డిమీద ద్వేషంతో, కమిటీమీద విచారణ సంఘాన్ని నియమించడంలో రామచంద్రారెడ్డి పాత్ర చాలావుందనే అక్కసుతో ఈ చర్యతీసుకొన్నారని; కమిటీని బాహాటంగా విమర్శింతే లెక్చరర్లను దెబ్బతీయడానికి ఉపక్రమించారని అనుమానాలు అంటున్నాయి.

బి. కాం. విద్యార్థులు కొందరు రామచంద్రారెడ్డి సస్పెన్షన్ను సమర్థిస్తూ, స్టాఫ్ కౌన్సిల్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ మొన్న నినాదాలిచ్చారు, గడ్డిబొమ్మ తగలబెట్టడం వగైరాలుచేశారు. లెక్చరర్లలో కొందరు అటు, కొందరు ఇటుగా ఉన్నట్లున్నారు. రామచంద్రారెడ్డి వ్యక్తిగత ప్రవర్తనవల్ల సస్పెన్షన్ జరిగితే అధ్యాపకసంఘం జోక్యం చేసుకోవడం మంచిదికాదని; లెక్చరర్ల క్రమశిక్షణ విషయంలో చర్య తీసుకొనేహక్కు కమిటీకి వుండాలని కొందరి అభిప్రాయం. కొందరేమో సస్పెన్షన్ వ్యక్తిగతద్వేషంతో, కాలేజిలో 'తొంగుబాటు'ను అణచడానికి చేసినదని అంటారు.

ఏదైనా క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా చర్య తీసుకోవల్సిందే! అధ్యాపకసంఘాలు లెక్చరర్లు దరి నవసమస్యలవల్ల నిమ్మకు నీరెత్తినట్లుండి, వ్యక్తిగత క్రమశిక్షణకు సంబంధించిన చర్యలమీద తీర్మానాలు చేయడం బాగలేదనే అభిప్రాయంకూడా ఉంది. వ్యక్తిగతంగా ఒకలెక్చరరుకు అన్యాయం జరిగినా అధ్యాపకసంఘం జోక్యం చేసుకోవాలి. కాని ఇక్కడ అధ్యాపకుడికి అన్యాయం జరగలేదు; క్రమశిక్షణకు న్యాయం జరిగింది. దీనికి కాలేజి కమిటీని విమర్శించడం కాదు; అభినందించాలి!



నిజయవాడలో జనవరి 12 నుండి 15 తేది వరకు జరిగిన అఖిలభారత గ్రామీణ కబాడీ పోటీలలో బంగారు పతకం పొందిన నెల్లూరు యువకుడు - వి. కృష్ణయ్య (రావూరు) ఆదెమ్మ సత్రం హైస్కూలులో 10వ తరగతి విద్యార్థి

కవిత్రయ జయంతులు

వర్తమాన సమాచార్య వ్యాఖ్యాన ఫిబ్రవరి 10, 11, 12 తేదుల్లో కవిత్రయ జయంతులు జరుగుతాయి. 10 తేది నన్నయ జయంతిలో డాక్టర్ శర్దిరాజు కృష్ణమూర్తి, 11 తేది తిక్కన జయంతిలో ప్రొఫెసర్ ఎస్వీ జోగారావు, 12 తేది శ్రీ 'వశాఖి' ఉపన్యసిస్తారు. 10 తేది సభమాత్రం టి.వి. హాల్లో, మిగతా రెండూ టౌన్‌హాల్లో జరుగుతాయి.

ఈసారి కవిత్రయ జయంతుల ప్రత్యేకత 'వశాఖి'ని సన్మానించడం. పైగా ఇది ఆయన షష్టిపూర్తి సంవత్సరం. ఆ సభలో కవిగా వశాఖి గూర్చి శ్రీ అక్కిరాజు ఉపన్యసిస్తారు.

గ్రంథావిష్కరణ

నెల్లూరు యువకుడు, మైసూరు విశ్వవిద్యాలయంలో తెలుగు లెక్చరరు డాక్టర్ ఆర్. వి. ఎస్. సుందరం రాసిన 'తెలుగు కన్నడ జానపదగేయాలు' అనే గ్రంథాన్ని 28 తేది జిల్లా గ్రంథాలయ సంస్థలో తిక్కన సాహిత్య సదస్సు అధ్యక్షుడైన శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి ఆవిష్కరించారు. సభను శ్రీ తద్దాలి మల్లికార్జునరావు అధ్యక్షించారు.

-- రవ 6 వ పేజీ"

శ్రీ లక్ష్మీ నృసింహాయనమః



శ్రీ వేదగిరిపై భీష్మ ఏకాదశికి

లక్ష తులసిపూజ

7-2-79 తేది భీష్మ ఏకాదశి పర్వదినమగుటచే శ్రీ స్వామివారి సన్నిధిని మీమీ అభీష్టములు నెరవేర్చుకొనుటకు పూజలు చేయించుకొని శ్రీ స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి వారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము. భీష్మఏకాదశి మహాపర్వదినమున, శ్రీ స్వామివారిని సేవించిన, సంవత్సరములో వచ్చునటువంటి 24 ఏకాదశులలో స్వామిని దర్శించు ఫలముకలుగునని శాస్త్రములు ఘోషించుచున్నవి కనుక కోటితులసిపూజ ఉభయదాతలందరిని యీ సందర్భమున ప్రత్యేకముగా ఆహ్వానించడమైనది.

— లక్షతులసిపూజ ఉభయకర్త —

శ్రీమతి మావులూరు ఈశ్వరమ్మ

కలివెలపాలెం, నెల్లూరుజిల్లా.

ధర్మకర్తల మండలి - వేదగిరి

ప్రారంభోత్సవాహ్వానం

కోవూరు చక్కెర ఫ్యాక్టరీని

ముఖ్యమంత్రి

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు

ఫిబ్రవరి 9 తేది శుక్రవారం ఉదయం 9-30 గంటలకు ప్రారంభించెదరు

రెవిన్యూ మంత్రి

ఎన్. జనార్దనరెడ్డిగారు

పరిశ్రమల మంత్రి

కె. వి. నరసప్పగారు

ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

జిల్లా చెరకు రైతులు, ఫ్యాక్టరీ వాటాదారులు అదే అహ్వానంగా ఈ మహోత్సవంలో పాల్గొన ప్రార్థన.

పాలకవర్గం,

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ, నెల్లూరు.

క్షేత్రసమాచారం

* ఆకుతోటలను నాశనంచేస్తున్న కుళ్ళుతెగులు-నివారణ
* వర్షాధారంతో ఐ. ఆర్. 20 2 పుట్లు 8 తూములు పండింది!

మనజిల్లాలో మనుబోలు, తొమ్మిదివందల ఎకరాల తమలపాకుతోటలు సాగవుతున్నాయి. ముఖ్యంగా బుచ్చిరెడ్డిపాలెం, కలువాయి, అనుమసముద్రం, కొడవలూరు ఆకు తోటలకు ప్రసిద్ధి. వర్షాలు ఎక్కువయ్యేసరికి ఈ సంవత్సరం ఈ తోటలకు కుళ్లుతెగులు వ్యాపించి తీవ్రనష్టం కలిగిస్తున్నదట. ఆకుతోట సేద్యమంటే పెద్ద పెట్టుబడితోకూడిన పని. ధరవుంటేవస్తే ఆదాయంకూడా తొందరగా వస్తుంది. ఆకుతోటలు దెబ్బతింటే, సాగుచేసిన రైతులేగాదు, దానిమీద ఆధారపడిన అనేకమంది కూలీలు కూడా నష్టపోతారు.

ఆకుతోట రైతుల ఆందోళనను గమనించిన వ్యవసాయ శాఖాధికారులు పి. బాలసుబ్రహ్మణ్యం, పద్మనాభం, టి. వెంకటసుబ్బారావు, బి.డి.ఓ. శ్రీ మస్తాన్‌రెడ్డి మొన్న బుచ్చిరెడ్డిపాలెం కుళ్ళుతెగులును చూచివచ్చారు. ఆదొక బూజుతెగులట. పంట మార్పిడి పద్ధతి అనుసరించకపోవడం, ముందుగుండి నివారణ చేయకపోవడం ఈ తెగులు వ్యాపించడానికి ముఖ్యకారణాలట. దీని నివారణ అంత సులభంకాదు. ఈ తెగులు ఒకే భూమిలో కొన్ని సంవత్సరాల పాటు వుండి, తీగలకు వ్యాపిస్తూ వుంటుంది కాబట్టి నివారణ కష్టసాధ్యం. అయినా పూర్తిగా నివారించలేము గదా? ఈ తెగులు నివారణకు ఈ క్రింది చర్యలు సిఫారసు చేస్తున్నారు-

1) తోటలను ఒకే నేలలో తిరిగి సాగుచేయకుండా, మూడు నాలుగేళ్లు మానేసి, ఇతర పైర్లు పెట్టుకోవాలి. 2) కొత్తగా వేసే తోటలలో తీగలను అగ్గిలో ద్రావకంలో శుద్ధిచేయాలి. మూడు గ్రాముల మందును రెండు లీటర్ల నీటిలో కలిపి, నాటేముందు తీగలను దానిలో ముంచాలి. 3) తోటలకు చక్కగా మురుగు నీటివసతి కల్పించుకోవాలి, 4) తెగులు తగిలిన తోటలకు నీటిలో ఏమందైనా కొట్టవచ్చు. క్యాప్టాన్, డైథేన్, పెనిసాల్ నీటిలో ఏదైనా ఎకరాకు మూడుమొదలు ఆరు కిలోలవరకు తీగలమడులలో వల పచ్చి వేసి మూడు నాలుగు రోజుల తర్వాత నీరు కట్టాలి.

వర్షాధారంతో 2 పుట్లు 8 తూముల పంట!

కావలితాలూకా చౌదరిపాలెం వ్యవసాయకంగా అభ్యుదయ గ్రామం. 1945లో బీడుగా, పోడుగా పడివుండిన ఈ ప్రదేశాన్ని ఆ గ్రామస్థులే పంటపొలాలుగా తీర్చిదిద్దిన రైతులు వీళ్లు. చౌదరిపాలెం రైతులు నెల్లూరుజిల్లాలో మొట్టమొదట ప్రవేశపెట్టినవారు ఈ చౌదరిగారలేననుకుంటాను. పొగాకు సేద్యంలోనేగాదు, మెట్టపైరుసాగులోకూడా వారు కృషిచేసినవారే, పొగాకుధర, మార్కెట్ లేకపోవడంతో రైతులు దెబ్బతిన్నా, ఆత్మవిశ్వాసం కలిగినవారుకాబట్టి కొత్త కొత్త ప్రయోగాలతో ప్రత్యామ్నాయపు ఆదాయమార్గాలను వెదుక్కుంటున్నారు. దానిలో భాగమే వర్షాధారంతో ఐ. ఆర్. 20 సాగు. శ్రీ యార్లగడ్డ నాగయ్య అనేరైతు ఎకరాకు 2 పుట్లు 8 తూముల వంతున పండించి రికార్డు సృష్టించారనే చెప్పాలి!

కావలి ప్రాంతంలో వర్షాధారంగా 'ఎర్రబుడ్డ' వరినిపెట్టడం ఆలవాటు. బ్రహ్మాండంగా పండించంటే పుట్టి, పుట్టి అయిదు తూములు పండేదట. మన చౌదరిపాలెం రైతు నాగయ్య సాంప్రదాయాన్ని ఛేదించి వర్షాధారంగా ఐ. ఆర్. 20 వేశాడు. వరిలేగడికి ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగావున్నాయి, పైరు బాగా ఎదిగింది; 17 సెంటు లో సిమార్పుగా 1¼ ఎకరాలో ఎకరాలో 40 బస్తాల పంట పండింది. అంటే ఎకరాకు 2 పుట్లు 8 తూములవుతుంది.

నాగయ్యగారి ప్రయోగం వ్యవసాయ శాఖవారిని ఆకర్షించింది. కావలి అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వల్లిగాడ్డువరావు, ఆర్.డి.ఓ. శ్రీ ఐ. వెంకటేశ్వర్లు, బి. డి. ఓ. శ్రీ రామచిర్రెడ్డి వగైరా అధికారులు నాగయ్య ఐ. ఆర్. 20 ని పైమీదా చూచారు, వంటమీదా చూచారు, ఎకరాకు రెండు పుట్లకుపైగా పండుతుందని అందనావేశారు. వారి అంచనాలను నిజంచేశాడు రైతు నాగయ్య.

ఇక మెట్టతాలూకా రైతులు ఐ. ఆర్. 20 సాగును వర్షాధారంగా పండించవచ్చు. ఐ. ఇ. టి 2508 అయితే ఇంకా అనుకూలంకాదా?

కొత్త రైతుసంఘం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పరిచితులైన వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరుగా రిటైరైన శ్రీ ఎం. ధన్వంతర రెడ్డి, సర్వోదయ సేవకుడు శ్రీ ఎన్. బాల కృష్ణారెడ్డి - ఒక రైతుసంఘాన్ని నిర్మించి, దానిద్వారా రైతు శ్రేయానికి కృషిచేయ సంకల్పించారు. మొదటి సమావేశం 11-2-79 తేది మ. 3-30 గంటలకు 'రాఘువవిహార్' హోటల్ మిద్దెమీద జరుగుతుంది. ఆసక్తిగలవారందరూ రావాలని ఆహ్వానిస్తున్నారు. ★

నెల్లూరు ముచ్చట్లు
(6 ఎ పేజి కొరవ)

ఇది సుందరంగారి పిహెచ్ డి. సిద్ధాంతగ్రంథం. 'ఇది అధ్యయనం చేయాల్సిన గ్రంథం, కేవలం గేయ సంకలనం కాదని' విశ్వయశాస్త్రిగారన్నారు. అవిష్కరించారేకాని, అది మనదాకా వస్తే కదా దాన్నిగూర్చి తెలుసుకొనగల్గేది?

సుందరం తెలుగు కన్నడ సాహిత్యాల వారధి. జానపదగేయ సాహిత్యంలో చెప్పుకోదగిన కృషిచేసినవాడు, చేస్తున్నవాడు. ఇప్పుడాయన యు.జి.సి.సాయంతో నెల్లూరు జానపద జీవనం సాహిత్యంమీద పరిశోధిస్తున్నారట.

స్వాతంత్ర్యయోధుల సమావేశం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షను విషయం చర్చించుటకు 4 తేది మ 2గంటలకు సబేదారుపేటలోని గిరిజన సంఘ భవనంలో సమావేశం జరుగుతుందట, స్వాతంత్ర్య సమరయోధులందరూ పాల్గొనాలని శ్రీ బొమ్మ శేషురెడ్డి కోరుతున్నారు.

ఆర్. ఎస్. ఎస్.

ఆర్. ఎస్. ఎస్. ప్రాంతీయ సమావేశం 31, 1 తేదుల్లో చర్చి కాంపౌండ్‌లో జరిగింది. అంతా అతి రహస్యం. దుర్భేద్యమైన కోటగోడల మధ్య వుండిందా 8 చిరం. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలనుంచి వెయ్యిమంది కార్యకర్తలు వచ్చారట. ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ బాలసాహెబ్ దేవరసకూడా వచ్చారట.

మొత్తానికి ఏదో పెద్ద పథకం వస్తున్నది. పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయికదా?

రోటరీ

రోటరీ కొత్త కార్యవర్గానికి అధ్యక్షు

దుగా శ్రీ ఏనుగు పట్టాభిరామరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ ఎన్. వరదారెడ్డి, శ్రీ బి.వి. కృష్ణారెడ్డి కార్యదర్శిగా డాక్టరు పి. వి. శాస్త్రి. సహాయకార్యదర్శిగా డాక్టర్ పి. మదనమోహన్‌రావు, కోశాధికారిగా శ్రీ సాధు నరసింహారావు ఎన్నికయ్యారు.

ఆలయంలో అన్యాయం!

దర్గామిట్టలో రాజరాజేశ్వరి ఆలయం వుంది. నాలుగేళ్ళక్రితం గాలోపు, చాలామంది దాతల విరాళాలతో దాన్ని నెలకొల్పారు. అది స్వల్పకాలంలోనే ప్రసిద్ధమైంది; భక్తులు బాగా ఆకర్షిస్తున్నారు ముఖ్యంగా శుక్రవారంనాడు శ్రవణం - శ్రీ జపం-విశేషంగా వస్తారు.

ఆలయం ప్రసిద్ధమయ్యేకొద్దీ దాని నిర్వాహణ పెత్తందారి వస్తున్నట్టుంది. ఎవరో ఒక ధర్మకర్తలున్నారు. ఆయన ధర్మకర్త ఆట-దేవాలయానికి ఆయనొక నియంతగా వ్యవహరిస్తున్నాడు. ఆయన ఆజ్ఞ అయితేనే పూజలు, లేకపోతే లేదట పూజల కోసం టిక్కెట్టు కొన్నవారికి అనవసరంగా గంటలసేపు నిలబెట్టేస్తారు. అదేమయ్యా అని అడిగితే ధర్మకర్తగారి ఆజ్ఞ ఇంకా రాదు. భక్తులు విసిగిపోతున్నారు.

ఈ దేవాలయానికి సంబంధించి ఇంకా చాలా గొడవలున్నట్టున్నాయి. తీగలాగితే డొంకంతా కదులుతుంది సర్దుకొని, భక్తుల్ని ఇబ్బందిపెట్టకుండా దేవాలయం తమ సొంతం అనుకోకుండా వ్యవహరిస్తే మంచిది. ఆ ధర్మకర్తనో, కాస్త జోరు తగ్గి దరం మంచిది.

పొగతోట పోస్టాఫీసు

పొగతోటలోని పోస్టాఫీసు వేళలు మార్చారు. ఉదయం 8 నుంచి 11 వరకు మధ్యాహ్నం 1 గంట నుంచి 6 గంటల వరకు పోస్టాఫీసు పనిచేస్తుంది. 1 తేది నుంచి ఈ వేళలు అమలులోకి వచ్చాయి. ఈ పోస్టాఫీసు పైటింగ్సు అసౌకర్యంగా వుందేం. ఇప్పుడైనా మార్చినందుకు సంతోషం!

మునిసిపాలిటీ అక్కౌంట్లు

తాజాగా "జాతీయ వార్తాపత్రికల సంఘం" ఒకటుంది. ఈ సంఘం వారో ఒక సర్వే జరిపింది. బిధిలైటు వెలగడంలేదని, కాల్వలు చాలినన్ని లేవని, పైపుకాల్వలలో మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని, ఈ సర్వేలో తేలిందట. శ్రీ సి. సి. సబ్బరాయుడు ఈసర్వేకి అధ్యక్షత వహించారు రాబోయేది మునిసిపల్ ఎన్నికలుకదా!

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, రంగనాయకులపేట, గోపురం వీధిలో 77 అంకణముల స్థలములోగల 51 అంకణముల కట్టుబడి కల్గిన మిద్దె ఇల్లు అమ్మబడును.

— వివరములకు —

కింగ్ షూ కంపెని

సిమ్లా హోటల్ ప్రక్కన – వి. ఆర్. కాలేజి దగ్గర

నెల్లూరు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోవూరు.

వేలం నోటీసు

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, కోవూరు (నెల్లూరుజిల్లా) వారికి తాకట్టులోనున్న ఈక్రిందవ నుదహరించిన మొంగోలుకులు ధాన్యము శ్రీరామా రైసుమిల్లు, పడుగుపాడువారి ఆవరణలో 14-2-79 తేది ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

1) గోడాను నెం. 2 లోనున్న 870 క్వింటాలు మొంగోలుకుల ధాన్యము, 2) గోడాను నెం. 1 లోనున్న 570 క్వింటాలుల మొంగోలుకుల ధాన్యము.

2) బ్యాంకువారి బాకీ సరిపోవు ధాన్యము మాత్రమే వేలము వేయబడును.

3) అవసరమని తోచిన వేలము నిలుపుటకు మరియు పాటకు అంగీకారము తెలుపుటకు బ్యాంకువారు సర్వహక్కులు కలిగియున్నారు.

4) వేలముపాటలో పాల్గొనదలచినవారు ఋణగ్రస్త సంతకము చేసినవారివద్ద 13-2-79 తేదిలోగా వారిపేర్లను నమోదుచేయించుకొని రూ. 1000 లు డిపాజిట్టు కట్టవలయును.

మ. బలరామాచారి

బ్రాంచి మేనేజరు,

స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, కోవూరు (నెల్లూరు జిల్లా)

నెల్లూరు బజారు

మొంగోలుకులు (పాతవి) పుట్టి	960-00
కొత్తమొంగోలుకు	780-00
(9672)	725-00
మసూరి	780-00

★

బజాజ్
పాకెట్
కాలికులేటర్లు
రూ 295 లు టాక్సుతోసహా
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి, నెల్లూరు
ఫోన్: 1212

A L L W Y N
STEEL
ALMIRAHS
(An A. P. Govt. Co.)
Dealers:
GUPTA AGENCIES
Trunk Road, NELLORE.

రసికరంజని గానసభ

(రిజిష్టర్డు) నెల్లూరు

18-2-79 ఆదివారం సా॥ 6 గం॥కు నెల్లూరు టౌనుహాలులో గొప్ప సంగీతకచ్చేరి:

శ్రీమతి ప్రేమమాలిని	-గాత్రం
కుమారి కన్యాకుమారి	-వయొలిన్
సుందర పాండ్యరాజ	-మృదంగం
సుకన్య	-ఘటం

టికెట్టులు వచ్చిన వారు హోటల్, హోటల్ వ్యన్స్, శ్రీ వెంకటరమణవిలాస్ పొగతోటవద్ద ప్రోగ్రామురోజు హాలువద్ద దొరకును.

జరీనా ఫ్యాన్సీస్

18, జలగం వెంగళరావు బిల్డింగ్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఫోన్ : 1896 పి. పి.

తమకు కావలసిన సూట్‌కేసులు, ప్రజంటేషన్ ఆర్టికల్సు, ఆల్ కాస్మాటిక్స్ బ్యాంగిల్సు, వ్యానిటీబ్యాగులు, ప్లాస్టిక్‌వైరుబ్యాగులు, టేబిల్‌క్లాత్ తదితర ప్లాస్టిక్ వస్తువులు అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు సరసమైన ధరలకు దొరకును.

అన్నపూర్ణ గోల్డ్ కవరింగు ఆభరణములు అన్ని వయసులవారికి లభించును.

ఒకసారి మా షాపును విచ్చేసి కావలసిన రకములు ఎన్నిక చేసుకోవచ్చును.

నిరంతరం మీ సేవ కాంక్షించుచున్నాము.



దుత్తలూరులో ఇద్దరు హరిజనుల ఇళ్లు నేలమట్టంచేశారు-ఈనాటికి ఏచర్యా లేదు!

ఉదయగిరి తాలూకా దుత్తలూరులో నిర్మాణంలో వున్న గొల్లపల్లి చిన్నయ్య అనే హరిజనుని రాతిగోడల ఇంటిని గ్రామస్తులు కొందరు 17 తేది నేలమట్టం చేశారట. అతను లక్షాధికారి కట్టుకున్నా, ఎవరికి చెప్పుకున్నా దౌర్జన్యపరులమీద ఎటువంటి చర్యా ఇంతవరకు తీసుకోలేదని ఫిర్యాదు.

దుత్తలూరు ట్రావెలర్స్ బంగళావద్ద ఖాళీ ప్రదేశం వుండేది. కొందరు ఆక్రమించుకొని ఇళ్ళు కట్టుకున్నారట. అందులో గొల్లపల్లి చిన్నయ్య, గొల్లపల్లి వెంకటయ్య అనే హరిజనులిద్దరుకూడా స్థలం ఆక్రమించుకున్నారట. అది మునసబుకు ఇష్టం లేదట, ఆయన వారిని కొట్టడం జరిగిందని ఆరోపణ. పాతకలెక్టరు శ్రీ సి. అర్జునరావు ఈ తగాదాను విచారించి, హరిజనులిద్దరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేశారట; పోలీస్ రక్షణతో పాటు ఇళ్ళు నిర్మించుకోవడం జరిగిందట.

అర్జునరావుగారు బదిలీ అయినతర్వాత, గ్రామస్తులు ఎం.ఎల్.ఎ. శ్రీ వెంకయ్యనాయుడు సహాయంతో కలెక్టరు శ్రీ గోపాలరావును కలుసుకొన్నారు 15 తేదీ ఆ స్థలాలను రద్దు చేయించారట. గోపాలరావుగారు హరిజనులకిచ్చిన ఆ స్థలాలను రద్దు చేశారట దానిమీద ఆ హరిజనులిద్దరూ ప్రభు

–తరువాయి 10 వ పేజీలో

పంచాయతీ ఎన్నికలకు మార్క్సిస్టులు భయోత్పాతం సృష్టించదలిచారా?

సమితి అధ్యక్ష ఎన్నికకు తేదీ ప్రకటించడంతో వివిధపార్టీలు, వ్యక్తుల ప్రచారాలు ప్రారంభమయ్యాయి. అందులో అధికారంలో వున్న ఇందిరా కాంగ్రెస్ ఇంకా రంగంలోకి దిగలేదుగాని, కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ, జనతా పార్టీలుమాత్రం ప్రయత్న ప్రచార సంరంభంలో నిమగ్నమైనట్లే వుంది. ఈ రెండింటిలో కూడా మార్క్సిస్టుపార్టీ ధోరణి అరవడిగా ఉద్రిక్తంగానే వున్నట్లు కొన్ని సంఘటనలు చాటుతున్నాయి.

సమితి అధ్యక్షుణ్ణి ఆ సమితి ప్రాంతంలోని 18 ఏళ్ళకు పైబడిన ప్రజలందరూ నేరుగా ఎన్నుకుంటారు. ఇదివరకు సభ్యులు ఎన్నుకొనేవారు; సభ్యులంటే పంచాయతీ సర్పంచ్‌లు. ఆ పద్ధతిలో ఎన్ని అన్యాయాలు, అక్రమాలు, అవ్యభిచారాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసినదే. కొందరు బెదిరించబడి, కొందరు బెదిరింపు

మా పరిశీలకుడు

లకు, కొందరు ధనప్రలోభాలకు లొంగిపోయేవారు. కొందరైతే ఎన్నిక సమయంవరకు అజ్ఞాతవాసం చేయబడేవారు. అనుమానంగా వున్న వారు సంపూర్ణ భారతదేశ యాత్రలకు పంపబడేవారు; రాజభోగాలు పొందేవారు; విదేశీమద్యాలు, అందమైన అమ్మాయిలు, హోదాకైన హోటళ్ళలో జల్సా జీవితాలు గడిపేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే సమితి అధ్యక్షుణ్ణి ఎన్నుకునే కొందరు సభ్యులు వ్యక్తిత్వము, ఆత్మాభిమానములేని పెళ్ళకొడుకులుగా, పశువులుగా తయారయ్యేవారనుకోండి; లేదా తయారు చేయబడేవారనుకోండి. ప్రత్యక్ష ఎన్నికవల్ల ఇప్పుడు ఆ అక్రమాలకు, అవినీతికి అవకాశం లేకుండాపోయింది. కొత్త సవరణ చట్టంచేసిన మహోపకారం ఇది.


చెడులో జరిగిన మంచి పంచాయతీ అధ్యక్షుడు సమితిసభ్యత్వం లేకుండా చేయడం. సర్పంచ్‌ను అంత నిరుపయోగమైన వాడుగా, పనికిమాలిన వాడుగా, విలువలేనివాడుగా చేయడం గర్హనీయమైన విషయమే కాని దానివల్ల పల్లెలకు మంచి జరుగుతుంది. సర్పంచ్ సమితి సభ్యుడు కానప్పుడు, దానికోసం ఎగబడేవారుండరు, దాయాదులుగా పోరాడుకునేవారుండరు. ఎన్నికల అగ్నిగుండంలో గ్రామాలు దహించుకుపోయే ప్రమాదం వుండదు. దీనిని కొత్తసవరణ చట్టం పరోక్షంగా గ్రామాలకు చేస్తున్న మేలు అనడం సముచితమే ననుకుంటాము.

కొన్నేళ్ల విశ్వామిత్ర సృష్టి ఒకటి వుంది; నాలుగైదు గ్రామాలకు కలిపి ఒక కౌన్సిలరు, ఆయనే సమితి సభ్యుడు అన్నిరంగాలలో దళారీలను తొలగించడం ప్రభుత్వవిధానం. కాని పంచాయితీ రాజ్యంలో ఈ దళారీలను ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటో మరి! దీవల్లకలిగే మేలేమిటో, పాలక్యమేమిటో కూడా అవగాహన కావడంలేదు ప్రభుత్వం ఈ పద్ధతిని మంచి వుద్దేశ్యంతో ప్రవేశపెట్టినా, ప్రజలుమాత్రం తిట్టి పోస్తున్నారు.

సమితి అధ్యక్షఎన్నికను పార్టీ పద్ధతిలో జరపడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అంటే పార్టీల ఎన్నికలగుర్తులు వస్తే ప్రత్యక్ష మవుతాయన్నమాట. ఇది తమకనుకూలంగా వుంటుందనే వుద్దేశ్యంతోనే ప్రభుత్వం చేసివుంటుంది; సందేహం లేదు. మొన్న 'హస్తం' ఎన్నోవిజయ పరంపరలను తెచ్చిపెట్టింది కనుక, పంచాయతీ రాజ్యాలను పట్టుకోడానికి ఆ హస్తలాఘవాన్నే ప్రయోగించదలచారు. పంచాయతీ ఎన్నికల్లో రాజకీయాలను ప్రవేశపెట్టడం తప్పునేది సిద్ధాంత పరంగా ఒప్పుకొని

–తరువాయి 10 వ పేజీలో

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ కరగేటెడ్ సిమెంట్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కు చెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- ఆదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

ఆథరైజ్డ్ స్టాకిస్టులు:

* M/s రహీం టింబర్ డిపో, రైల్వేగేటుదగ్గర, నాయుడుపేట నెల్లూరుజిల్లా ఫోన్: 48

* M/s సప్తాద్రి ఏజన్సీస్, 608/16, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు ఫోన్: 691.

జిల్లా వార్తలు

రిపబ్లిక్ దినోత్సవాలు

జిల్లాలో పలుచోట్ల రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి. కొన్ని వార్తలు ఈ వారం ఇస్తున్నాము.

వింజమూరు: వింజమూరు పాఠశాలలో శ్రీ పి. రమణారెడ్డి అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. శ్రీ కొల్లి రామచంద్రారెడ్డి జెండా ఎగురవేశారు. హెడ్మాస్టరు శ్రీ ఎం. మనోహరయ్య వందన సమర్పణ చేశారు.

ఉదయగిరి: ఉదయగిరిలో జూనియర్ కాలేజీలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. పంచాయతీసమితి ఆవరణంలో జరిగిన వేడుకలో బి. డి. వో. శ్రీ ఎస్.వి. సుబ్బారావు జెండా ఎగురవేశారు. టి.పి.ఆర్.వో. శ్రీ ఎం. గోవిందయ్య మాట్లాడారు.

సూళ్ళూరుపేట: సూళ్ళూరుపేటలో నాలుగైదుచోట్ల రిపబ్లిక్ దినోత్సవాలు జరిగాయి. కాంగ్రెసు కార్యాలయంలో వృద్ధ స్వాతంత్ర్య యోధుడు శ్రీ అంబటి కృష్ణారావు జెండా ఎగురవేశారు. పంచాయితీ ఆఫీసులో జరిగిన వేడుకలో కృష్ణారావుగారే పతాకావిష్కరణ జరిపారు. సర్పంచ్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లుగుప్త,

–తరువాయి 11 వ పేజీలో



19-1-79 తేదిన గూడూరు సమితి, తిప్పవరప్పాడులో నెహ్రూనగర్ హరిజనకాలనీకి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారిచేత ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డిగారు, గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ కందలి పెంచలరెడ్డి, జిల్లాకలెక్టరు గోపాలరావుగారు.

జమీన్ రైతు

పల్లెల్లో విలేఖరులు కావాలి!

నెల్లూరు, ఒంగోలు జిల్లాలలోని అన్ని ముఖ్య గ్రామాలు, పట్టణాలలో 'జమీన్ రైతు'కు విలేఖరులను నియమించదలచినాము. తమ గ్రామం గురించి సంపూర్ణ అవగాహన కలిగి, గ్రామావసరాలు, సమస్యలు, సంఘటనలను గూర్చి వార్తలు పంపగలవారెవరైనా మమ్ము సంప్రదించండి. విలేఖరులే ఏజంట్లుగా కూడా వ్యవహరించవచ్చు. ఏజంట్లకు 25% కమీషన్ వుంటుంది.

యువకులకు సదవకాశం

'జమీన్ రైతు'కు పది క్రొత్త చందాలు చేర్పించినవారికి ఏడాది పాటు పత్రిక ఉచితంగా పంపుతాము. పత్రిక అవసరంలేని వారు 25 రూపాయలు పారితోషికంగా తీసుకోవచ్చు. ఒక వ్యక్తి ఎన్ని చందాలైనా చేర్పించవచ్చు. ఉత్సాహంగల యువకులు ఈ సదవకాశం వినియోగించుకోవాలని మనవి.

— వివరాలకు —

మేనేజరు, జమీన్ రైతు, నెల్లూరు

బజాజ్
వాటర్ హీటర్లు

ఒక్క సంవత్సరం గ్యారంటీ!

బాబు ఎలక్ట్రానిక్స్
రావువీధి - నెల్లూరు.
ఫోన్: 1212

కావలెను

శ్రీ వేదగిరి నరసింహస్వామి దేవస్థానం వద్ద 'వాచ్‌మెన్'గా గూర్ఖాగాని, పోలీసు/మిలిటరీలో రిటైర్ అయిన వారు గాని కావలెను.

-వివరములకు-
ఛైర్మెన్-ఎక్సిక్యూటివ్ ఆఫీసర్

రైస్ మిల్లు
అమ్మబడును

20-22 హార్స్ పవర్ గల క్రాస్లీ ఆయిల్ ఇంజన్, 3 ఎకరముల ఖాళీ స్థలము, పెద్ద పెద్ద హాలర్ - దానికి సంబంధించిన సామగ్రి ప్రక్కనే ఒక ఇల్లు, మంచినీటి బావి వగైరా హంగులతో అడిమేపల్లి (వయా సర్వేపల్లి) గ్రామంలో అమ్మకానికి సిద్ధము.

ఆది దాదాపు 10 గ్రామముల కు కూడలి "సెంటర్" కట్టుకొనుటకు మంచి సెంటరు. ఈ రైసుమిల్లు దాటిన తర్వాతనే వేరే మిల్లులున్నవి. వలయువారు సంప్రదించండి.

-తిరువీధుల వెంకటరత్నం
11/200, బ్రాహ్మణవీధి,
సంతపేట, నెల్లూరు-1.

ఐస్‌ఫ్యాక్టరీ అమ్మబడును

1½ టన్ను ఐస్ ఫ్యాక్టరీ మోటారుతోసహా రన్నింగ్ కండిషన్‌లో అమ్మబడును. ఐస్ ఫ్రూట్ కూడ తయారవుతుంది. మిషన్, కట్టడము, ఖాళీ స్థలము కూడా అమ్మబడును. కొళాయి, బావి కూడా వున్నవి. రైసుమిల్లు, సామిల్లు కూడ పెట్టుకోవచ్చు. ఇది కెట్టిగుంట రోడ్డు, స్టోన్‌హౌస్‌పేటలో వున్నది. వివరములకు —

యస్. వి. రాజగోపాలన్
175, వార్డు 8, రంగనాయకులపేట,
నెల్లూరు.

ఉంది! ఉంది!!

"అప్సర స్వీట్స్"
పెద్దబజారు — నెల్లూరు

వివాహాది శుభకార్యములకు అన్ని రకముల స్వీట్స్ ఆర్డర్లపై తయారుచేసి సకాలములో సరసమైన ధరలతో అందివ్వగలము. దయచేసి ఒకసారి విచ్చేయండి.

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ కార్పొరేషన్
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.
తే 27-1-1979 ది
57వ డ్రా ఫలితములు

ఒక్కొక్కరికి రు. 216/-లు వంతున

1. 517 వై. ప్రభాకరరెడ్డి — నార్తుమోపూరు
2. 328 వోగులూరి సుబ్బరాయుడు — బుచ్చి
3. 220 ముప్పసాని సంపత్తుగుప్త — నెల్లూరు
4. 446 టి. కృష్ణప్రసాద్ — విజయవాడ
5. 73 డి శ్రీనివాసులు — బుచ్చి

మేనేజింగ్ పార్ట్‌నర్
మిట్టపొడ్ల చిన్నపెంచలయ్య

విత్తనాల వడ్లు

మా వద్ద క్రొత్తరకం వడ్లు ఎడగారు సీజన్‌లో 4 పుట్లు పండిన రకం-ఏ సీజనులోనైనా వేసేందుకు అనువైనవి.

110 రోజులకు కోతకు వచ్చునవి

I. E. T. 2222
మరియు
I. E. T. 2508

విత్తనాల వడ్లు వున్నవి. కావలసినవారు మమ్ము సంప్రదించండి.

యరగాటుపల్లె చంద్రశేఖరరెడ్డి
చెర్లోపాళెం-కోవూరు తా॥ నెల్లూరు జిల్లా.
దేవళ్ల రామరెడ్డి, సుందరరామరెడ్డి
ఉస్మాన్‌సాహెబ్‌పేట - నెల్లూరు.
ఫోన్: 1773

ఇల్లు అమ్మబడును

నెల్లూరు స్వప్న హోటలు ఉన్న వీధిలో, వ్యాపార కూడలిలో మంచి మిద్దె యిల్లు అమ్మబడును.

వివరములకు అదే ఇంట్లో;
వి. రామచంద్రరావు
498, జొన్నలగడ్డవారి వీధి,
నెల్లూరు-1.

నూజివీడు డి॥ ము॥ కోర్టులో
OS 643/76 EP 91/78

భారత్ హెవీ ప్లేట్ — డి హో.
సి. హెచ్. రధాకృష్ణరావు — జె.డి.ఆర్.

యీ నెంబరు వారంటులో జె.డి.ఆర్. కు శేలం నోటీసు నిమిత్తం 24-2-79 తేదీకి వాయిదా వేసినారు. పై తేదీ హాజరై అభ్యంతరములు తెల్పుకోవలెను.

గొల్లపూడి కేశవరావు
డి. హో. తరఫు అడ్వకేటు

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-60



వాకాడు సంస్థలను సందర్శించిన గవర్నరుకు బాలకృష్ణారెడ్డి 'యశోద్యానం' నమూనా రజతఫలకాన్ని బహూకరిస్తున్న మంత్రి జనార్దనరెడ్డి, పద్మనాభరెడ్డి, వారిద్దరిమధ్య బాలకృష్ణారెడ్డిగారి కుమారుడు- హాస్టళ్ళ నిర్వాహకుడు విజయభాస్కరరెడ్డి

కులాలు వర్గాలను మరపింపచేసి విశ్వమానవతను నెలకొల్పే సంస్థలివి!

—వాకాడులో గవర్నరు అబ్రహాం

వెనకటి రోజుల్లో గవర్నర్లంటే రాజ ప్రతినిధులు - వారు అంతులేని ఆడంబరాలకు, అధికారదర్పానికి దర్పణంగా ఉంటే, ముఖ్యమంత్ర్యాది ప్రజాప్రతినిధులు నిరాడంబరతకు, ప్రజామనస్సుకు దివ్యంగా భాసిల్లేవారు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. వారు వీరయ్యారు, వీరు వారయ్యారు.

గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం 29 తేది మధ్యాహ్నం నుండి 31 తేది రాత్రిదాకా జిల్లాలో పర్యటించారు. ఆయన్ను, ఆయన కలుపుగోలు తనాన్ని, ఆయన పర్యటన తీరునుచూస్తే, 'గవర్నర్లు ఇట్లాకూడా ఉంటారా?' అనిపించింది. అరచేతుల బొక్కా, అడ్డ పట్టుపంచె, పైన కండువా- చెప్పేదేమీ గవర్నరనుకోలేము. నిరాడంబరమూర్తి అని ఆయన్ను చెప్పి మరో కర్మి చెప్పాలి.

29 తేది మధ్యాహ్నం గవర్నర్ అబ్రహాంగారు తిరుపతినుండి నాయుడుపేట వచ్చి, శ్రీహరికోట వెళ్ళారు. శ్రీహరికోట నిషిద్ధప్రాంతం- వార్తలుకూడా నిషేధమే. మర్నాడు రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డికూడా వచ్చి కలిశారు. ఉదయం సూళ్లూరుపేట సమీపాన మేర్లపాకలో 50 ఇళ్ళ నేతాజీ కాలనీని గవర్నరు ప్రారంభించారు. సభను శ్రీ జనార్దనరెడ్డి అధ్యక్షించింది. సూళ్ళూరుపేట తాలూకాలో తుపాను షెల్టర్లు బాసిగా కట్టిస్తామన్నారు. హరిజనులు తమ బిడ్డల్ని బాగా చదివించాలని, దాగుడుమూతలాని గవర్నరు అన్నారు.

జిల్లాలో గవర్నరు పర్యటన

తర్వాత నాయుడుపేట వచ్చి, గెస్టు హౌస్‌లో 11 గంటప్పుడు గాంధీజీ ఆత్మశాంతికి రెండునిమిషాలు మౌనం పాటించారు. అక్కణ్ణుంచి వాకాడు. సంస్థలన్నిటినీ ఓపిగ్గా తిరిగిచూడాక; వాటి గూర్చి శ్రద్ధగా తెలుసుకొన్నారు. తర్వాత జరిగిన సభలో జనార్దనరెడ్డి సంస్థ పుట్టుపూర్వోత్తరాలను చెప్పి, వాటిపట్ల గవర్నరు ఆదరం చూపాలన్నాడు.

గవర్నరు మనస్సుకు హత్తుకొన్నట్లున్నాయి ఆ సంస్థలు. తన ఉపాధ్యాయ జీవితం గుర్తుకొస్తూందేమో; ఇటువంటి సంస్థలు దేశంలో మరెక్కడా లేవు; వీటిని స్థాపించిన బాలకృష్ణారెడ్డి అమరుడు అని ఆయనన్నారు. ఈ సంస్థలు చూస్తుంటే, ఏ అంతరాలూలేని ఏకత్వభావం కల్గుతూంది. ఇటువంటి సంస్థలు జిల్లాకొకటి ఉంటే దేశం బాగుపడ్తుంది- అన్నారాయన. బాలకృష్ణారెడ్డిగారు తీసిన ఆదర్శమార్గాన్ని నిర్వాహకులు విడనాడరాదని ఆయన యిచ్చిపోయిన ఈ సేవా సంపదను వారు కాపాడాలని అన్నారు. ఇటువంటి సంస్థలే కులాలు వర్గాలను మరిపింపచేసి, విశ్వమానవతకు దోహదంచేయగలవని ఆయన అన్నారు.

మధ్యాహ్నం గవర్నరుగారు విశ్రాంతి తీసుకొంటుంటే, పత్రికలవాళ్ళు జనార్దనరెడ్డిని చుట్టుముట్టాం. వెంగళరావుగారి రాజకీయ పునఃప్రవేశం ప్రస్తావించాం. ఆయనన్నాడు -[ఇందువల్ల రాష్ట్ర రాజకీయాల్లో మార్పులేమీ ఉండవు; అసలు వెంగళరావు ఇందిరాగాంధీని కలుసుకోవ

-రెండవ 7వ పేజీలో



గవర్నరు కె. సి. అబ్రహాంగారి నెల్లూరుజిల్లా పర్యటనలో మొదటిమజిలీ శ్రీహరికోట షార్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న గవర్నరు, ఆయనకు ఇరుప్రక్కల ప్రాజెక్టు డైరెక్టరు కల్నల్ వంశీ, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు వరదరాజన్, కలెక్టరు గోపాలరావు.

వెంగళరావు

(మొదటిపేజీ కొరవ)

తెలియదుగాని; ఇందిరాగాంధీ అభ్యంతరం వల్లనే వెంగళరావు పోయిలుమనుకున్నాడని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి, ఇదిగో ముఖ్యమంత్రి అని ఇందిరాగాంధీ - వెంగళరావు పేరు చెప్పి, చివరకు కల్లంటి చూపుతుంది. వెంగళరావును ఇందిరాగాంధీ పిలవలేదని ఆయనకై ఆయనే వచ్చి కలుసుకున్నాడని చిట్టిపంది ఒక వివరణ రావడాన్నిబట్టి; ఎదేమంగతి సాక్షాత్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పడాన్నిబట్టి చూస్తే, ముఖ్యమంత్రాయంలో ఇదొక మాస్, అసలాన్ని కల్గించడాయే, ఆ అపోహలు తొలగించడానికే ఈ వివరణలు వచ్చాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అపోహలు లేకుంటే, ఈ నిరసనలు, వివరణలు, సంజాయిషీల అవసరమే వుండదు. కాని చెన్నారెడ్డి వ్యతిరేకవర్గంవారి సమిష్టి కరణకు ఇందిరాగాంధీ దోహదమిస్తున్నదనే అభిప్రాయాన్ని వెంగళరావు నమ్మటం కల్గిస్తున్నది. అట్టి అభిప్రాయాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలకు ఇది ఉపయోగపడ్డాయి. ఇందువల్లే బ్రహ్మానంద రెడ్డి వెంగళరావును ఇందిరాగాంధీ పిలవలేదని ప్రకటన చేశారు. ఇందిరాగాంధీతో వెంగళరావును కలవడంలో బ్రహ్మానందరెడ్డి పాత్ర వుందని హైదరాబాదులో ఏదో పత్రికలో ఒకవార్త వచ్చింది. బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రిని అపోహలు తొలగించడానికి వుద్దేశించిందేమో ఏమో ఆవార్త; దానికి అయిన సమాధానం చెప్పకోవలసిన అవసరంకోసం; వాళ్ళలో వార్తలో చెప్పినట్లుగా వెంగళరావు, ఇందిరాగాంధీ కలవలేదని, వెంగళరావే వచ్చి కలుసుకున్నాడని చెప్పాల్సి వచ్చింది. ఇందిరాగాంధీ పిలవలేదని చెప్పడం వల్ల ఆమె ప్రతిష్ఠ దెబ్బతింటుంది. అందుకే ఆమె పిలవలేదని చెప్పడం ఇష్టంలేక, వెంగళరావే వచ్చి కలుసుకున్నాడని చెప్పారు. ఇందిరాగాంధీ పిలవలేదని చెప్పడం వల్ల ఆమె ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఎందుకు భావించాలి? ఇందిరాగాంధీ పిలవలేదని చెప్పడం వల్ల ఆమె ప్రతిష్ఠ దెబ్బతింటుందని భావించడం ఆమెను అవమానించడమే అవుతుంది.



మిట్సుబిషి



పవర్ టిల్లర్ లు

అమ్మకానికి,

బాడుగకు

రిపేర్లకు

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

(డైరెక్టర్లు)

ఆర్. ఆర్. స్ట్రీట్-నెల్లూరు-1.

ఫోన్ : 445.

వైశ్యా సేవింగ్స్

అశ్వనీ గ్రూపులో

పొదుపు చేయండి

బ్యాంకు గ్యారంటీతో

లక్షలు గెలవండి!

రూ 403/-లు చెల్లించండి.

రూ. 657జాతీయ బ్యాంకు క్యాష్ సర్టిఫికేటు పొందండి.

ఆసక్తిగలవారు ఏజంట్లుగా చేరండి.

బ్రాంచి ఆఫీసు:

రెడ్డి & రెడ్డి గ్యాసు డీలరు పెండ్గైన

17/195 ట్రంకురోడ్డు, నెల్లూరు

C. O. బజారువీధి, తిరుపతి

H. O. బొంబాయి-70.

నెల్లూరు అఫిషియల్ రిసీవరుకోర్టులో

ఐ. పి. 15/78 నెల్లూరు గూడూరు సీలా వాదముని శంబి మధుసూదన్ష్ణయ్య చెంకటగిరి — ఇన్సాల్వెంటు

పై ఇన్సాల్వెంటుకు వెంకటగిరి టౌనులో వుండునట్టి ఇల్లు మరియు బోస్టుల అవ్వలాదారి అంటగ, చీటకు పాడు గ్రామములోనుండునట్టి భూములను నెల్లూరు అఫిషియల్ రిసీవరు ఆఫీసులో 22-2-79 తేది పగలు 2 గంటలకు బహిరంగముగా యాలము వేయబడును. పాటదారులు పాటపరకులు ఆస్తి పోరు, ఆస్తి పెద్యూలు వగైరాలు ఈ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

—డి. రంపతిరావు, అఫిషియల్ రిసీవరు

ఒంగోలులో ముఖ్యమంత్రి

(4వ పేజీ కొంవ)

కొన్నవాడును కదు. అయినమీద అభిమానంతోనే ఈ కారు పేరాని ప్రజలు విశ్వసించి ఆయన్ను ఆశీర్వదిస్తున్నారు. దీనికి కొందరు ఈర్ష్యపడుతున్నట్టు కన్పిస్తున్నది. అది మంచిదికాదు" అన్నారాయన.

ముఖ్యమంత్రి కాస్త వేడిగా వాడిగా మాట్లాడారు. ప్రజానీకం నామీద ప్రేమతో నన్ను సత్కరిస్తుంటే వరొకరు విమర్శించడం దేనికి-అన్నారాయన. ఈ షష్టిపూర్తి ఉత్సవాలు నేను మొదలుపెట్టించలేదు. మన సమాజంలో చిరకాలంనుంచి ఇవొక సాంప్రదాయంగా కొనసాగుతున్నది. నాకు షష్టిపూర్తి జరపమని నేనెవ్వరిని అడుగలేదు. ఈ ఉత్సవాలలో పాల్గొనమని ప్రజలనెవరూ ఒత్తిడి చేయలేదు. వారంతట వారు నామీద అభిమానంతో విచ్చేస్తున్నారు, ఆశీర్వదనం ఇస్తున్నారు. దీనికి ఇతరులు అనుమానపడడం అనవసరం అని వివరించారు. నాకుగాని, నా నాయకురాలు ఇందిరాగాంధీకిగాని, నా మంత్రివర్గ సహచరులకుగాని వున్నది ఒకేఒక లక్ష్యం-అది పేదప్రజల అభివృద్ధి. వారి అభ్యున్నతికి మా జీవితాలు అంకితం అని ముఖ్యమంత్రి అన్నారు. తాను ఐదింటకారణంలో కి వచ్చిన తర్వాత ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, వాటిలో విమాన ప్రమాదం, ఉప్పెనలు ముఖ్యమైనవని, ఈ రెండింటిని విజయవంతంగా ఎదుర్కొన్న గరిమ గాననీ, దీనికి ప్రజలు తమపట్ల, తమ ప్రభుత్వంపట్ల చూపిన ఆదరాభిమానాలు, ఆశీర్వదనాలే కారణమని చెన్నారెడ్డి అన్నారు. పత్రులన్ని ఉపఎన్నికలలో సొంతగా అనడరూ పోటీచేసినా, తమ పార్టీకి ఆశీర్వదనం అందించిన వెంగళరావుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు చెప్పారు.

ఉపఎన్నికలద్వారా మా పార్టీ కార్యక్రమం గురించి ప్రజలు మంచి తీర్పు చెప్పారు. ఇంతకంటె ఎక్కువగా ప్రజలకు సేవచేయడానికి ఈ తీర్పు మాకు ఉత్సాహం కల్గించింది అని ఆయన అన్నారు.

ఒంగోలులో షష్టిపూర్తి పర్యానం జిల్లా రైతులకు బాగా లాభించింది. "జిల్లాలో పంట ఇంకా చేతికి రాలేదు; వెంటనే శిస్తు కట్టమంటే రైతులు నానా ఇబ్బందులకు గురికావలసి వస్తుంది; అందువల్ల శిస్తు వసూల్ను వాయిదా వేయాలి" అని శ్రీ చిది కొండయ్యచౌదరి కోరగానే ఏప్రిల్ నెలాఖరు వరకు శిస్తు కట్టనక్కర్లేదు పొమ్మని ముఖ్యమంత్రి ప్రకటించారు చెన్నారెడ్డి షష్టిపూర్తి కానుకలు రైతులకే లభించడం గమనార్హం.

ఈ సభలో కొండయ్య చౌదరిగారు ముఖ్యమంత్రికి ఏకగారిక్క బెడ్కు లెక్కన 60 వేల రూపాయలు బహూకరించి కొత్త గుడ్డలతో సత్కరించారు. శాసనసభ్యురాలు శ్రీమతి శివరత్నంనాయుడు పాత్రికేయులకు కొత్తచీర, ఒక వెండిదీపప్పష్టంభం చేతికిచ్చింది. శ్రీ నిరపి చిన్నయ్య చౌదరి శ్రీ పాదిండ్ల గోపాలస్వామి, శ్రీమతి వమటి సౌభాగ్యమ్మ తదితరులు కూడా షష్టిపూర్తి పెద్దదంపతులకు కొత్త గుడ్డలిచ్చారు.

సభలో రెవెన్యూ మంత్రి శ్రీ జనార్దన రెడ్డి, పురపాలకశాఖ మంత్రి శ్రీ ఐడ్డ నాగేశ్వరరావు, మధ్య నిషేధ శాఖ మంత్రి శ్రీ కందుల ఓబుల్‌రెడ్డి ముఖ్యమంత్రిని "నువ్వెందాలి మూరేడ్లు" అని దీవించారు. మంత్రులు విద్దసాని వెంకట్రావు, గోళ రామస్వామి, భవనం వెంకట్రామరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ పులి వెంకట రెడ్డి, జిల్లా శాసనసభ్యులు ముఖ్యమంత్రి వెంట వున్నారు.

చెరువుకు విముక్తి

ఒంగోలు టౌన్ పొలిమేర్లలో ఒకపాడు బద్ద చెరువు ఉంది. పాలనా శేర కృష్ణ త్రిదోమల ఉత్పత్తి కేంద్రంగా విరాజిల్లు తున్నదని లోగడ ఒకసారి ముచ్చటించుకొన్నాం. ముఖ్యమంత్రి షష్టిపూర్తి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు ఒంగోలుకు వచ్చిన రెవెన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి కంటబడిందట అది. ఆయన వెంటనే అధికారుల్ని పిలిపించి దాని బాగోగులు చూడమని ఆదేశించారట. చెరువులో సగభాగం ఆక్రమించేసి, మిగతా స్థలంలో స్టేడియం కట్టేందుకు కృషిచేయమని కలెక్టరును కోరారట. అవసరమైతే దీని నిర్మాణానికి సాంస్కృతిక సంఘాలనుంచి విరాళాలు ఇప్పిస్తానని వాగ్దానం చేశాడట. మంత్రి పుణ్యమైనా దీనికి ముక్తి లభిస్తే ఒదేపది వేలు– అంటున్నారు ఒంగోలు పౌరులు.

★

చెరకు

(4 వ పేజీ కొరవ)

తక్కువకాలపు రకములు: కో 997, కో 7601.

మధ్యకాలపు రకములు: కో 62175, కో 7602.

అలస్యంగా వచ్చేవి రకాలు: కో 419.

విత్తనం తయారీ

మామూలు పద్ధతిలో అయితే ఎకరాకు 3½ నుండి 4 టన్నుల విత్తనం కావాలి. కాని విత్తనం పొదుపుకు రెండు కొత్త పద్ధతులున్నాయి.

వ్యతిరేన్ను మూడు లేక నాలుగు అంగుళాలు పొడవు వుండేటట్లు తయారుచేసి, వాటిని నాయనుడులో నాటి ఒక నెలతర్వాత మామూలుగా చెరకు పొలంలో నాటుకోవచ్చు. దీన్ని స్పేస్‌ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు. ఈ పద్ధతిలో ఎకరాకు ఒక టన్ను విత్తనంమాత్రం చాలు.

రెండవపద్ధతి – బడ్ చిప్ మెథడ్: ఈ పద్ధతిలో కన్నునుమాత్రం అర్ధచంద్రాకారంలో కత్తిరించి, వాటిలో నారు పెంపడంగాని, లేక నేరుగా పొలంలో నాటడంగాని చేయవచ్చు. ఈ పద్ధతిలో ఎకరాకు పావు టన్ను విత్తనం సరిపోతుంది.

విత్తన శుద్ధి

ప్రస్తుతం వేసే చెరకురకాలకు కాటుక తెగులు, ఎర్రకుళ్ళు తెగులు, గడ్డి దుబ్బు తెగులు ఆశిస్తున్నాయి. విత్తనాన్ని 52 డిగ్రీల ఉష్ణోగ్రతగల వేడినీటిలో అర్ధగంట వుంచి, ఆ తర్వాత అగరాల్ మందుతో శుద్ధిచేస్తే పై తెగుళ్ళను నివారించుకోవచ్చు. ఇట్లా శుద్ధిచేసిన విత్తనాలను నాటితే నాలుగు సంవత్సరాల వరకు మళ్ళీ తెగుళ్ళు ఆశించవు చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలో విత్తనాన్ని శుద్ధిచేసే యంత్రం కూడా వుంది.

నాటు కాలము - పద్ధతి

మన ప్రాంతంలో జనవరినుండి మార్చి 15 తేది వరకు మంచి అదను. తర్వాత నాటితే పంటకాలం తగ్గుతుంది, దిగుబడి తగ్గుతుంది.

ఎకరాకు 16000 ముచ్చెలు అవసరం. స్పేస్ ట్రాన్స్‌ప్లాంటేషన్ బడ్ చిప్ పద్ధతులలో పెంచే నారును నెల తర్వాత, దాళ్ళలో పదిహేను అంగుళాల దూరంలో నాటవచ్చు. ముచ్చెలను నాటేటప్పుడు ఆక్సీ తెగుళ్ళనివారణకోసం నాలుగు లీటర్ల నీటిలో పాదరసం మందు కలిపి ముచ్చెలను ముంచి నాటాలి.

మగ్గకు కాలీలు, ఒక బాది ఎద్దులతో పైపదకరం సాయితో రోజుకు మూడుసూరుడు స్వరపరాలు నాటవచ్చు. ట్రాక్టరుతో అయితే ఎంతటి ఎకరాలైనా నాటవచ్చు. ఎద్దులతో నాటే పరికరమైతే రూ 700, ట్రాక్టరుతో నాటే పరికరమైతే రూ 2500 లు ఖరీదవుతుంది.

చెరకు దిగుబడిని పెంచుటకు బాక్టీరియాను ఉపయోగించే పద్ధతియున్నది. ఉత్తరప్రదేశ్‌లోని షహజహాన్‌పూర్ చెరకు పరిశోధనా స్థానంలో ఫలితాలనిచ్చిన "అజో" అను బాక్టీరియా కల్చరును ఎకరాకు ఒక కిలో చొప్పున 80 కిలోల ఫాస్పేట్ తోటి ముచ్చెలు నాటుటకు ముందుదుక్కిలో వేస్తే ఎకరాకు నాలుగైదు టన్నుల చెరకు అధికదిగుబడి వచ్చినట్లు తేలింది. ఈ కల్చరు కాంపోస్టోరేటర్లు పూనాకులాసి తెప్పించుకోవచ్చు.

ఎరువులు

రాయలసీమ ప్రాంతంలో చెరకుకు నత్రజని ఎక్కువగా అవసరం. ఎకరాకు 90 కిలోల నత్రజని వేయాలి. ఇది యూరియా ద్వారానైనా వేయవచ్చు. యూరియా అయితే 200 కిలోలు, అమ్మోనియా సల్ఫేట్ అయితే 450 కిలోలు, ఎ.ఎస్.ఎన్. అయితే 350 కిలోలు వేయాలి. భాస్వరము, పొటాష్ లోపమున్న భూములలో ఎకరాకు 30 కిలోల వంతున వేయాలి.

ఎక్కువ పైర్లు, అధికదిగుబడి రకాలు సాగుచేసినందువల్ల భూమిలోని కొన్ని పోషకపదార్థాలు తగ్గిపోతాయి. పోషకపదార్థాలంటే జింకు, బోరాన్, జింకుసల్ఫేట్ లాంటివి. వీటిని ఫార్మర్ స్ప్రే (Former spray) మల్టిప్లెక్స్ (multiplex) మొదలగు ద్రావణాల ద్వారా ఆకులమీద చల్లి సరిచేయవచ్చు.

అంతర్ కృషి

నాటిన 30 రోజుల కొకసారి, 60 రోజుల వరకు రెండుసార్లు తూరించి అంతర కృషి కలుపును తొలగించాలి. దీనివల్ల వేళ్లకు గాలి బాగా ప్రసారమవుతుంది.

ఐరోపియా తెగులు వచ్చిన కణుపు మొక్కలు, గద్దాలు కొన్ని ప్రాంతాలలో చెరకుకు విపరీతమైన నష్టాన్ని కలిగిస్తాయి. సెవిన్ కోర్సు అను మందును ఎకరాకు ఒక కిలో వంతున చల్లటంద్వారా పైకీటకాలను నివారించవచ్చును.

చెరకు వడపోత తూరమూర్తగ్గుతుంది, రసనాణ్యత తగ్గుతుంది. అందువల్ల వడపోతకుండా దవ్వులు తీసుకోవాలి. దానికి ఐదు అల్లకం అవసరం. నాటిన ఆరునెలలకు ఒక్కొక్క సాలుకొక అల్లకం. ఏడవ నెలలో రెండు వరుసలు కలిపి ఒకే అల్లకం, తొమ్మిదవనెలలో నాలుగు వరుసలు కలిపి మూడవ అల్లకం చేసినట్లయితే

చెరకు పడిపోకుండా వుంటుంది.

చెరకు తోటలో పరకు వచ్చిన తరువాత 'ఎథిల్' అనే రసాయనిక పదార్థాన్ని పనికుటకు రెండునెలలు ముందు పైమీద చల్లితే దిగుబడి పెరుగుతుంది.

సస్యరక్షణ

మొవ్వ పురుగు నివారణకు మెలాథియాన్ 50 శాతం ఎకరాకు 450 మి లీటర్లు పిచికారి చేయాలి.

తెల్లదోమ అనేది ముఖ్యంగా కో 62175 రకాన్ని ఆశిస్తుంది. దీని నివారణకు పెరాథియాన్ ఎకరాకు 200 మి.లీ లేదా 250 మి లీటర్లు పిచికారి చేయాలి.

ఇంటర్ నాడెల్ బోరర్ అనే తెగులు ఈ సంవత్సరం రాయలసీమలో నాయు (మరదాము) పైరుకు ఎక్కువ నష్టాన్ని కల్గించింది. దీనివల్ల పైరు ఎదగదు, ఆకులు పసుపుపచ్చగా పోతాయి, గడలు పీలగా వుంటాయి. దీని నివారణకు ఎండోసల్ఫాన్ స్ప్రే చేయాలి.

చెదపురుగు నివారించాలంటే నాటే ముందే పదిశాతం బి హెచ్ సి. ఎకరాకు 25 నుండి 30 కిలోల పొడిని దాళ్ళలో వేసి నాటాలి.

కాటుక, గడ్డిదుబ్బు తెగుళ్ళ నివారణకు విత్తనం వేడినీళ్ళలో శుద్ధి మార్గం

నరకుట

చెరకు పక్వానికి రావడం పైరు వయస్సుమీదనే ఆధారపడి వుండదు. వాతావరణము, చెరకురకం మీదకూడా ఆధారపడి వుంటుంది. జనవరి మార్చి మధ్య నాటిన పైర్ల సాధారణంగా పన్నెండు నెలలకు పక్వానికి వస్తాయి. పద్నాలుగవ నెలనుండి నీరు పాలకాయి. చెరకు పక్వానికి వచ్చిందీ లేనిది 'హాండ్ రిఫ్రాక్టో మీటరు' సహాయంతో తెలిసికోవచ్చు దీంతో రీడింగు 18 దాటితే పక్వానికివచ్చినట్లు లెక్క పైరు వయస్సు, వాతావరణ పరిస్థితులనుబట్టి ఈ రీడింగు 22 23 వరకు కూడా పోవచ్చు. 'లెఫ్ షీత్' పద్ధతిలోకూడా పక్వానికి వచ్చిందీ లేనిది తెలిసికోవచ్చు. తేమ శాతం 72కు వస్తే పక్వానికి వచ్చినట్టు భావించాలి.

ఆకులు తొలగించడానికి లక్నో చెరకు పరిశోధనాస్థానంలో 'స్ట్రిపలో' అనే పరిముట్టును తయారుచేశారు దీనివల్ల పని సులభం, ఖర్చు తక్కువ. మన రాయల దేశంలో చెరకు నరకటకు 1966 లోనే యంత్రాన్ని కనిపెట్టారు. మన దేశంలో ఈ నాటికి అస్తిత్వంలేదు. ఈ యంత్రం మగ్గసు కూలీలతో రోజుకు పది పదిహేను ఎకరాల చెరకును నరుకుతుంది. ఆస్ట్రేలియా, పెరూ, మెక్సికో దేశాల్లో ఈ యంత్రం విరివిగా వాడుతున్నారు.

చెరకు సాగుకు పై సూచనలు అనుసరిస్తే ఎకరాకు 40 టన్నులను తక్కువ లేకుండా పంటను తీయవచ్చు ★

శ్రీ నాగార్జున కృష్ణాప్రత్తి విత్తనములు



నాణ్యమైన, మొలక గ్యారంటీగల శుద్ధి చేయబడిన (డిలింటెడ్)

నాగార్జున కృష్ణాప్రత్తి విత్తనములు హాడ్మి అధిక దిగుబడులను పొందండి

ఉత్పత్తిదారులు:-

శ్రీ నాగార్జున సీడ్స్

ఫోన్: 159

రామమూర్తినగర్ – కావలి.

గమనిక:– మా డీలర్సు అందరివద్ద లభించును

"ఇద్దరూ అసాధ్యులే"

ఆడంబరాలు తప్ప అసలు సరుకు లేదు!

ప్రకాష్, భాస్కర్-ఇద్దరూ యువకులు; ఇద్దరిది ఒకేదారి మార్గాలు. ఇద్దరి జీవితు వ్యూహం వేరు. సర్కస్ కంపెనీలో నర హరా చేయడం ప్రకాష్ వృత్తి. భాస్కర్ అగ్నిగానే పోలీసు ఇన్‌స్పెక్టర్ కిద్దరిలోను ఒక పోమ్యాం వుంది. తమకి తో ప్రియ మైన, అన్నపూర్ణలను చంపిన దుర్మార్గులను పాతమార్చి, పగ తీర్చుకోవడం వీరి లక్ష్యం. ఒక దొంగముఠా నాయకుని కుయుక్తుల వల్ల ఇద్దరిమధ్య శత్రుత్వం రగుల్కొంటుంది. ఒకనొక దశ వుగోవరా

> ఎస్. డి. ప్రసాద్

నికి సిద్ధమౌతారు. కడాన కథ తెలుసుకొని ఒకటైకొను చేతులు కలిపి అసలు దొంగలను పట్టిచెపతారు.

మూడుముక్కల్లో "ఇద్దరూ అసాధ్యులే" కథా సారమిది. ఈ మూడు ముక్కలకు అపందిర్భంగా, అనవ్యంగా లెక్కలేని సంఘటనలు జోడించి మూడుగంటలు నడిపించారు. దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్.

శైలుదోపిడీ; మానభంగాలు; ముష్టి యుద్ధాలు; చీటికీ మాటికీ చూస్తే ఈ చిత్రాన్ని నవరస భరితంగా మలచలేదనిపిస్తుంది దర్శకుడు. అందుకే ఇది 'అయ్యవార్ని చేయబోతే...' అన్నట్టు తయారైంది.

చిత్రంలో ఏ సన్నివేశమూ రూత దగిందిగాలేదు. ఒక్క సాంఘ్లోమా పాటం లేదు. ఇన్ని కాపీ కాపకే కొత్తదనం సంగతి అటు ఉండి. కొన్ని సన్నివేశాలు ప్రేక్షకుల ఓర్పును పరీక్షిస్తాయి. 'క్లయిమాక్స్'లో భాస్కర్ (రజనీకాంత్) రాక్షసులల్లో పడివుంటే ప్రకాష్ (కృష్ణ) తన కత్తితో దీర్ఘ సంభాషణలు జరపడం, ఆ తరోగా 'ఏ దేవుడిచ్చిన' అని హిందా తెలియదుగాని, అప్పటివరకు స్పృహ తప్పిపడివుండిన భాస్కర్ వున్నట్టుండి ముష్టియుద్ధానికి దిగడం అనివార్యంగా లోతగావున్నాయి. ఈమాత్రం గిరిజ్ఞానం కూడా లేకుండా సినిమాలు తీసి మన ప్రాణాలు తోడకమెందుకో అర్థంకాదు! రెండుకొండలమధ్య బ్రిడ్జి కట్టడం ఒక 'ఫార్సు'. దొంగలముఠా రహస్య స్థావరానికి పోలీసులను రవాణా చేసేందుకు ఈ కర్రలవంతెన కట్టారు. అయితే ఈ రహస్య స్థావరం పైకి "హీరో" లిద్దరూ యుద్ధానికి పోయినప్పుడు రెండు కొండలు కనుమాపుమేరలో కన్పించవు. చిత్రం ఆరంభంలో ఎక్కడిమూడో వూడిపడినట్టు ప్రకాష్ తండ్రి పై కుర్చీ డ్రస్సులో శైపైకిరావటం, కావాలని కల్పించినట్టుగా వుంది. అన్నే మొదట్లో, పారెస్టు గార్డు పులివాత పడటం కూడా అస్పష్టంగా వుంది. ఇట్లా వెతుక్కుంటూపోతే అది నుంచి అంతంవరకు చిత్రంలోని కృత్రిమత్వాన్ని ఎత్తైనా బయటపెట్టొచ్చు.

అయితే ప్రేక్షకుల్ని అకట్టుకొనేందుకు మాత్రం దర్శకుడు నానాతంటాలు పడ్డాడు. ఇంద్రజాల మహేంద్రజాలాలు చేశాడు; దొంగలు,దోపిడీలన్నాడు; ముష్టియుద్ధాలు, మానభంగాలు చేయించాడు; అంగాంగ ప్రదర్శనలతో బూతునృత్యాలు చూపించాడు; కుక్కల్ని, ఏనుగుల్ని పెట్టి సర్కస్ ఫీట్లు చేయించాడు; ఇన్నీ చేసినా కల్లోని నోట్లో తగిన వున్నట్టు చిత్రంలో ఆడంబరాలు తప్ప అసలుసరుకు లేదు. స్క్రీన్‌ప్లే, ఎడిటింగు మచ్చుకైనా కానరావు. చిత్రమంతా అతుకుల బొంతగా వుంది. దర్శ

కీచకుడు ఉత్తముడట- 'విరాటపర్వం'లో వింతసృష్టి!

ఎన్. టి. రామారావు నిర్మిస్తున్న 'విరాటపర్వం' వింతగా ఒకచిత్రంగా తయారు కాబోతుందేమోననిపిస్తుంది. నిజానికి రామారావే ఒక విశిష్ట వ్యక్తి. ఆయన ధోరణి విచిత్రమైంది. అందరూ నడిచే దారిలో నడవడం ఆయనకు గిట్టదు. మరి పురాణ పాత్రల విషయంలో ఆయనది 'ఉరిపికస్తా' దారి! ప్రజలు, పండితులు ఏవగించుకొనే దుష్టపాత్రలకు ఆయన గొప్పతనం ఆపాదిస్తారు. 'కర్ణ'లో దుర్యోధనుడ్ని ధర్మానికి కట్టుబడిన రారాజుగా చిత్రీకరించారు. ఇప్పుడు విరాటపర్వంలోకూడా అదేదారి తొక్కేట్టు వుంది. 'కీచకునిపాత్ర చాలాగొప్పది. కీచకుడు జ్ఞాని, అంతర్ద్రష్ట, మహావీరుడు, అన్నాడట ఎన్. టి. ఆర్. ఈ దృష్టితోనే ఆయన ఈ చిత్రం నిర్మిస్తున్నాడట. "ద్రౌపది వని వట్టడానికి" వెళ్ళేప్పుడు, ఏదైనా ఆయుధం తీసుకువెళ్ళమంటే "ఆడదాని వద్దకు పోయేటప్పుడు కత్తులు, కఠారులు తీసుకుపోవడం అన్యాయం, పాండవులు వస్తే రానీయ్" అని నిరాయుధుడుగానే పోతాడు అని అతని అవ్యగవరాక్రమానికి నిదర్శనం. ధర్మమూర్తి అని మనం కొలుస్తున్న ధర్మరాజు కీచకుణ్ణి చంపమని భీముడుచేతికి కత్తి ఇవ్వడంపురాడు ఇదీమన పురాణ పాత్రల నిజస్వరూపం. ఇటువంటి వక్రగతులను నా చిత్రాలలో దర్శిస్తాను" అంటారు రామారావు.

ఆయన అభిప్రాయాలలో అర్థం లేకపోలేదు. మన పురాణాలలో కొన్ని పాత్రలను పరమ నీచులుగా, కొన్నింటిని అవరధర్మమూర్తులుగా చిత్రించారు. లోతుగా పరిశీలించిచూస్తే, చాలచోట్ల అనాటి పురాణకర్తలు కొన్ని పాత్రలను కావాలని వక్రించి చిత్రించినట్టు కన్పిస్తుంది. అయితే ఇవన్నీ పండితులు వాదించుకొని తేల్చుకోవలసిన విషయాలు. భారత రామాయణాదులలోని పాత్రలు ప్రజల మనసులలో అంత లీనమైపోయాయి. వాటిని చెరిపి, కొత్తరూపంలో చిప్పిచెప్పడం సాధ్యంగాదు. అందుకు ప్రజలు అంగీకరించరు. మరి కీచకుడు, దుశ్శాసనుడు, శకుని వంటి దుష్టపాత్రలనుకూడా గొప్పగా చిత్రించ పూనుకోవడం సాహసమే అవుతుంది. ఇటువంటి ప్రయోగాలను సామాన్య ప్రేక్షకులనుంచి ఆదరణలభించగలదనుకోవడం అపోహ మాత్రమే. రామారావు పురాణ పాత్రలపట్ల ప్రేక్షకులలో గౌరవం వుంది. దానిని కాపాడుకోవాలి ★

> సినిమా

గంధర్వకన్య

అమవ్య కొన్నాళ్ళు ప్రేక్షకులలో జానపద చిత్రాలపట్ల మోజా తగ్గిపోయింది. అది ప్పుడు మళ్ళీ పుంజుకొన్నట్టుంది. అడపా దడపా వస్తున్న జానపదచిత్రాలు అనలైనా వసూలు చేసుకొంటున్నాయి. చాలా కాలం తర్వాత విఠలాచార్య తీసిన "జగన్మోహిని" విజయవంతం కావడమే దీనికి రుజువు. ఈ ఊపుతో విఠలాచార్య మరొక జానపద చిత్రం తీస్తున్నాడు. పాంచజన్య మంత్రాలు, నానావిధ జంతువుల భీకర యుద్ధాలవంటి "విఠలాచార్యషో" కారా మసాలాలన్నీ ఈ చిత్రంలో వుంటాయట.

-కొరవ 10 వ పేజీలో



కొత్తది నల్లది శక్తిగలది సూపర్
అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.
అందరికన్న నేనే గొప్ప!
20% అధిక శక్తి
అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ
సాంకేతిక సైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్



గునుపాటి రమణారెడ్డిగారి
ఆరవ వర్ధంతి సందర్భంగా
మా శ్రద్ధాంజలి
—కుటుంబ సభ్యులు.

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ కరగేటెడ్
సిమెంట్ రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ అదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

అథరైజ్డ్ స్టాకిస్టులు:

* M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి, ఇనుము, హార్డువేర్ & రంగుల వ్యాపారులు కోవూరుపోస్టు, పడుగుపాడు ఆర్. యస్. నెల్లూరుజిల్లా, ఫోను: 65
* M/s రావ్ అండ్ కుమార్, 9/238, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోను: 898
* M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు, ఫోను: 143
* M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్, కలప మరియు ప్లయివుడ్ వ్యాపారులు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోను: 2
* M/s టంగుటూరి గురవయ్య అండ్ కో, కావలి, నెల్లూరుజిల్లా ఫోను: 17_6
* M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో, గూడ్సు షెడ్ ఎదురుగా గూడూరు, నెల్లూరుజిల్లా, ఫోను: 329

శివారెడ్డి పద్యాలు

రిపబ్లిక్ డే

వాయకుంటునివు వానాటి క్రొత్తైర,
మంత్రివరులు నిన్ను మరచిపోయ్యి
మరచిపోరు యితరుమాత్రమ్ము నిను రిప
బ్లికు! విన్నరిరు విడలిక్కి!

నమసి ఆంగ్లపాల్న సంపూర్ణస్వాతంత్ర్య
మొచ్చి, బంధనాలు విచ్చిపొయ్యి
నిండె ముప్పైయేళ్ళు నిలువెల్ల బంగారు
యుండియాలు గొప్ప పండుగ యిది!

భారతస్వాతంత్ర్యానికి
పోరాడినవారు కలిసిపోయిరి మట్లో
పేరుకు వున్నారివ్వుడు
వారసులై కొద్దిమంది వాసనకంతే!

అన్నిరంగముల్లో అభివృద్ధిచెందింది
అన్నపూర్ణయింతి అడుగిడింది
ముప్పదేళ్లలోనె ముందుకొచ్చేసింది
నిండుకుండియింట్య గగ్గదలి!

కవినినేనుబాడ గాంధీమహాత్ముణ్ణి,
నెహ్రూవంటిపుణ్ణి నేనెరుగను,
ట్యూర శేశటంగుటూరాంధ్రకేసరి
యింతకంటెభాగ్య మేరెగలదె?

ఎగువవవరుకొరకు వేట్లాట పోట్లాట,
కొలువుకొరకు దిగువకుమ్ములాట
దెబ్బలాట, కందెబ్బ కంచెచేను
మేస్తె? లాభమేమి సేమ్యవాస్తె?

రేప్

ఒవ్వుకుంటెరేప్ తప్పుగాదనరాదు
నేరమేమిగాదు, దారుణమ్ము
వగలుగుంజలాడి పాపానికొడిగట్టె
దట్టమొవ్వుకోదు దావులావడ!

వన్న యిష్టపడితె ప్రాయంతొ అక్కర్ల
వయసుతోటి దాంపత్య తృప్తి
కలుగబోదు పత్తె కనకత్తు సేవ
త్రిందుమీదులైతె వుండినుఖము!

రేప్‌లోగల స్వారస్యము,
కైపుతుబాదా.. లోని కమ్మనము అ
తిపిగజ్జాదె గును
లోవల దాన తుపంతు లోతూపాతూ!

బాల్యదశలో కవిని బడికెళ్ళేరోజుల్లో
పెద్దపాట్లుపెపితె వరువులోద్ది
అదినాల్లో రేవు కంటె వట్టి పేల
అవ్వుడెవరుగూడ అడిగదేల!

దొంగిలిస్తెతప్పు. దోచుకుంటెతప్పు.
తిరగబడితె తప్పు, తిడితెతప్పు,
రేవుచేస్తెతప్పు పాపిష్ఠిరాజ్యంలో
ప్రతిదితప్పు జనతపాలనన్నా!

మూగిదైన, వట్టిరోగిష్ఠిము తైన,
ముద్దెమద్దదైన గడ్డిదైన
అడనలును కంటికగపడ్డ పొడగట్టె
హద్దుమీరిపోద్ది బుద్ధిరూ! ★

పంచాయతీ ఎన్నికలు

[5వ పేజీ కొరవ]

తీరవలసిందే. కాని అమాత్రం స్వార్థమైనా లేకుంటే అది రాజకీయపార్టీ ఎట్లా అవుతుంది? మనం భారతదేశంలో వున్నామని మరచిపోతే ఎట్లా!

ఇక అసలుసంగతి: పార్టీ సింబల్స్‌తో పోటీ ఇందిరా కాంగ్రెస్‌కు అత్యంత అనుకూలమనేది వివాదంలేని విషయం. దీనివల్ల నూటికి 70, 80 శాతం సమితులు ఇందిరా కాంగ్రెస్ హస్తగతమవుతాయని పాలక పార్టీవారు ఆశిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా ప్రతిపక్షాలు దృఢతర దీక్షతో పంచాయతీ ఎన్నికల రంగంలో దిగుతున్నాయి; గెలుస్తామనే నమ్మకంతోకాదు, ప్రతిగ్రామంలో తమ పార్టీ పేరు మ్రోగి దవవ్వునవే సంకల్పంతోనే పూర్తిగా నిమగ్నం కాదలచుకున్నట్లుంది. నిరాధారంగా చేస్తున్న పూహాగానం కాదిది; ఒకజనతాపార్టీ నాయకుడు పై అభిప్రాయాన్నే వ్యక్తంచేశాడు. ఓట్లు ఓడిపోతామనే నిర్ణయంతోనే దిగుతున్నారని కాదు; పంచాయతీ ఎన్నికలుగదా- గ్రామపార్టీలు కక్షలు వుండి తీరుతాయి; వాటి లాభాలు పుండవచ్చునవే ఆశ వీరికి లేకుండాపోదు. నెల్లూరుజిల్లాకు సంబంధించి మొదటుగా జనతాపార్టీవారు వింజమూరులో ఎలక్షన్ శంకామీద దెబ్బ వేశారు. ఎం. ఎల్. ఎ. వెంకయ్యనాయుడు ఎక్స్ ఎం. ఎల్. ఎ. కొండపనాయుడుగారలు ఒక సమావేశం జరిపారట, పంచాయతీ ఎన్నికల్లో దూకాలని తీర్మానించారట; ఈవార్తను పత్రికల్లో చదివాం. జనతాపార్టీకి ప్రతి సమితిలో అభ్యర్థి దొరకకపోడు; బలమైన అభ్యర్థే దొరకకపోడు-గెలుపు ఓటములసంగతి ఎటున్నా!

మార్క్సిస్టులుకూడా గ్రామాలమీద పెడుతున్నారట; పంచాయతీఎన్నికల ప్రస్తావన లేకుండా, హరిజనులవంటి పేదవర్గాలలో ద్వేషాన్ని పెంచి, సవర్ణులను పురికొల్పి, వారిని ఇందిరాకాంగ్రెస్ వలకు దండి నుండి తప్పించి, తమ దగ్గరకు తీసుకోవాలనే ప్రయత్నం ప్రారంభమైనట్లు స్పష్టంగా కనపడుతుంది. ఎన్నికలలోగానే భూమి ఆక్రమణ ఉద్యమాలవంటి పేవదీయాలనే సంకల్పంలోవున్నట్లుకూడా స్పష్టమవుతుంది; అప్పుడే కోవూరు తాలూకాలో మొదలు పెట్టారు. మొన్న 18 తేది యల్లాయపాళెంలో జనార్ధన రాధాకృష్ణారెడ్డి పొలంలో నలభైసెంట్ల పైరు కోసుకొనిపోయారట. అది తమాయిదని, అందువల్ల కోసుకున్నారని వాదం తమాయి అనే అనుకొందాం; పైరు పెట్టింది రాధాకృష్ణారెడ్డిగదా; పంట అతనికి చెందాలిగదా; దౌర్జన్యంగా కోసుకొనిపోవడమెందుకు? పోలీస విచారణలో అది తమాయిదారం, పట్టాభూమి అని తేలిందని చెప్తున్నారు. మినగల్లులోకూడా ఈ విధంగానే పైరు కోతకార్యక్రమం కొనసాగినట్లు, అది చుట్టుప్రక్క అన్నిఊళ్ళకు వ్యాపిస్తున్నట్లు చెప్తున్నారు. మార్క్సిస్టులు ఈ విధంగా రైతు మీదకు హరిజనులను ఉసికొల్పడం కొత్తకాదు. భూములను దున్నుకొమిచవడం, రైతులను బాదగొట్టడంకూడా కొత్తకాదు. ఈ విధ్వంసక సాకాండలు జరీవంతేకుండినాయి అప్పుడు ఆ కార్యక్రమం పట్టి లేవట్టడంటే, పంచాయతీ ఎన్నికల దృష్టితోనే నటున్నారు. ఈ పోరాటాల ద్వారా హరిజనులను తమవైపుకు తిప్పుకోవాలని, గ్రామాలలో భయోత్పాతాన్ని కల్గించాలనేది వారి ఉద్దేశ్యమని అంటున్నారు.

పంచాయతీ ఎన్నికలముందు ఇది ప్రమాదకరమైనదే. ఈ ఉద్యమాలు, ఘర్షణలు ఎన్నికలవరకు కొనసాగితే, అది ప్రశాంత వాతావరణంలో జరిగే అవకాశముండదు. ప్రతిగ్రామం ఒక యుద్ధరంగంగా మారుతుంది. ప్రభుత్వం పిలకమొగ్గలోనే త్రుంచివేయాలి; గ్రామాల్లో ఏర్పడుతున్న భయాందోళనల వాతావరణాన్ని పోగొట్టాలి. ★

దుత్తలూరు

(6వ పేజీ కొరవ)

త్వం వర్ధిల్లపోయు కలెక్టరు రద్దు ఉత్తరువు మీద స్టే తెచ్చుకున్నారు. ఈ పరిస్థితిలో గ్రామస్థులు కొందరు 17 తేది ఆ హరిజనుల ఆక్రమిత దారిచేసి ఆ జాడను నేలమట్టం చేశారట: ఈ దౌర్జన్య కృత్యానికి గ్రామమునసబుదే నాయకత్వమని ఆరోపిస్తున్నారు. దీనిమీద కలెక్టరుగాని, మరొకరుగాని ఎటువంటిచర్య తీసుకోలేదు.

ఈ సంఘటనపై శాసనసభ్యుడు శ్రీ బి. సుందరరామయ్య ముఖ్యమంత్రికి ఒక టెలిగ్రాము. ఆయన పోరాటం జరిగితే 21 తేది సాయంత్రం వరకు అంటే ఆ సంఘటన జరిగి వారంరోజులైనా, జిల్లా స్థాయిలో ఎటువంటిచర్యా తీసుకోలేదని సుందరరామయ్య ఆ టెలిగ్రాములో వివరించారు. ధ్వంసం చేయబడిన హరిజనుల ఇండ్ల ఫోటోను (ఈ వార్తలో ప్రకటించిన చిత్రమే) సుందరరామయ్య తనటెలిగ్రాముతో జతపంచి ముఖ్యమంత్రికి పంపారు.

ఇదీ జరిగిన సంగతి. హరిజనులు ఇల్లుకట్టుకున్న స్థలం ఎటువంటిదో మాకు తెలియదు. అర్జునరావుగారు వారికి కేటాయించారు కాబట్టి, అది అక్షేపణీయం కానిదనే అనుకోవాలి. అదీగాక, వెనుకబడిన కులాలకు చెందిన కొందరు అక్కడే ఇండ్లు వేసుకొని వున్నారట; వారికిలేని ఆక్షేపణ, అనర్హత హరిజనులకెందుకుండాలి? అసలు పాతకలెక్టరు ఉత్తరువులను కొత్త కలెక్టరు ఎందుకు రద్దుచేయాలి? ఏమి సాంప్రదాయమది? ప్రభుత్వంనుండి స్టే తెచ్చుకున్న తర్వాత దౌర్జన్యంగా ఇళ్ల పడగొడితే కలెక్టరు ఏమి చర్యతీసుకోకపోవడానికి కారణమేమిటి? మంత్రి జనార్ధన రెడ్డి ఇటువంటివైనా పట్టించుకోకపోతే ఎట్లా? ★

సినిమా

(9 వ పేజీకొరవ)

దీనికి 'గంధర్వకన్య' అని పేరుపెట్టారు. నరసింహరాజు, రాజబాల, ముక్కామల, వల్లం, జయమాలిని, జానకి ప్రభృతి తారాగణం ఇందులో నటిస్తున్నారు.

పంచాంగం

కుజ, గురు. సమసప్తక షష్టాష్టకం

79 జనవరి 12తేదిమొదలు ఏప్రెల్ 12 తేదివరకు కుజ, గురు, సమసప్తక, షష్టాష్టకం, కుజాదు అసివేధగ్రహం,గురువు సుయోగ్య సంరక్షకాగ్రహం, ఇద్దిరి శుభములు, పాపములు సమానము

చిరస్థేయ వాస్తుముహూర్త ద్వయం

79 ఫిబ్రవరి 7 తేది మాఘ సిత ఏకాదశి బుధవారము మృగశిర నక్షత్రము ఉదయం గం 9 మొదలు 10-00నిలోగా మీనలగ్నం.

79 ఫిబ్రవరి 9తేది మాఘ సిత త్రయోదశి శుక్రవారం పునర్వసు నక్షత్రం ఉదయము 9 గం. మొదలు 10 గంటలలోగా మీనలగ్నం.

ఫిబ్రవరి తిథులు

3 శని	సప్తమి	రా. 10-06	గం. వ.
4 ఆది	అష్టమి	రా. 10-40	,,
5 సోమ	నవమి	రా. 10-22	,,
6 మంగళ	దశమి	రా. 10-56	,,
7 బుధ	ఏకాదశి	రా. 11-44	,,
8 గురు	ద్వాదశి	రా. 1-09	,,
9 శుక్ర	త్రయోదశి	రా. 3-00	,,

— నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి ★

గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని రావిపాడులో నెలకొల్పాలి!

—ఉదయగిరి సమితి విజ్ఞప్తి

శ్రీ ఉద్దేపూటి వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలాఫీసుల్ ఉపాధ్యాయులు విద్యార్థులు రిపబ్లిక్ దినోత్సవం జరుపుకున్నారు. తహసిల్దారు శ్రీ భూపతి రాయుడు జెండా ఎగురవేశారు.

కావూరు: కాలాఫీసుల్ తహసిల్దారు శ్రీ బి. పార్థసారథి, సమితి కార్యాలయంలో బి.డి.వో. శ్రీ కె. శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. బుచ్చి సమితి కార్యాలయంలో జరిగిన వేడుకలకు బి.డి.వో. శ్రీ వి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

ఆత్మకూరు: ఆత్మకూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీ యానాదిరెడ్డి అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. ఎమ్మెల్యే డాక్టరు బి. సుందరరామిరెడ్డి మాట్లాడారు. ఎం.పి. శ్రీ డి. కామాక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లూరుపేట: ఆజాద్ యువక మండలి రిపబ్లిక్ డే ఉత్సవంలో నేతాజీ సుభాష్‌చంద్రబోసుకు జోహార్లు అర్పించింది. భీమవరపు వంటివరావు అధ్యక్షత వహించిన సభలో పర్చిపాల రామిరెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు ఉపన్యసించారు. అల్లూరు(ప్రయివేటు) పాఠశాలలో కూడా జరిగింది. శ్రీ భీమవరపు వెంకయ్య అధ్యక్షించారు. హెడ్మాస్టరు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం వక్తగా విచ్చేశారు.

సర్పంచ్‌ల సమావేశాలు

ఉదయగిరి పంచాయతీ సమితి సర్పంచ్‌ల సమావేశం జనవరి 24 తేదీ జరిగింది. ఎమ్మెల్యే శ్రీ ఎం. వెంకయ్య నాయుడు అధ్యక్షించారు. సమితిలో రైతులకు ఎరువుల కొరకు మొత్తం 41 వేల 679 రూపాయలు బాకీ పడిపెట్టారట! వనికి అవసరం పథకం క్రింద 9 గ్రామాలలో ఎలిమెంటరీ పాఠశాలా భవనాలు నిర్మించాలని నిశ్చయించారట. కేంద్ర ప్రభుత్వం స్థాపించదలచిన గొర్రెల పరిశోధనా కేంద్రం రావిపాడులో నెలకొల్పాలని, ఉదయగిరిలో మంచినీటి పథకం నిర్మాణాన్ని పంచాయతీరాజ్ శాఖ చేపట్టాలని, సమితి ప్రాంతంలో ఖాళీగావున్న స్థానాలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని సమావేశంలో తీర్మానాలు చేశారు.

జిల్లా వార్తలు

(6 వ పేజీ తరువాయి)

వెంకటాచలం సమితి సర్పంచ్‌ల సమావేశం 24 తేదీ ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి అధ్యక్షతన జరిగింది. పనికి ఆహారం పథకం క్రింద కృష్ణాపట్నం గిరిజనవాడ, ముద్దుమూడి, ఓగూరుపాడు, కంటేపల్లి గ్రామాల హరిజనవాడల్లో మంచినీటి బావులు త్వరితగతిని పూర్తిచేయాలని పాఠశాల భవనం నిర్మించాలని, సమావేశం సిఫార్సు చేసింది.

సమితి ప్రాంతంలో ఇంతవరకు 7891 మంది పేదలకు 11 వేల 796 ఎకరాలు పంచిపెట్టారట. బీసీలకు 66 సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటుచేశారట. నీటి పారుదల, భూమి అభివృద్ధికి 20 లక్షల 60 వేలు ఖర్చుపెట్టారట బి.డి.వో. శ్రీ కె. జార్జిగెర్‌హార్డ్ ఈ వివరాలు తెలియజేశారు.

సోమరాజుపల్లె రోదన

సోమరాజుపల్లె గ్రామానికి రోడ్డు లేదట. ఎప్పుడో బ్రిటిషు కాలంలో వేసిన డొంక రోడ్డు వరవదారులుగా తయారైవుందట. అప్పటినుండి దాని మొహాన గంపెడు మట్టి వేసిన పాపానపోలేదట. ఈ మధ్యలో ఎన్నికైన ప్రతి నాయకుడికి, అధికారికి మొరపెట్టుకొన్నా, ఫలితం లేదట. ఎల్ల వేళలా ఉపయోగం కల్పించే ఆదిపల రక్షిత శ్రీ నటి రెడ్డికి 'ఎద్దు, గద్దె' సమ్మేళనమైన ఒక ఉర్థీ వంపారు. అందుకూరుపేట, మైపాడువంటి పెద్దగ్రామాల మధ్యవుంది సోమరాజుపల్లె ఏడు మూర్తు గడిచినా ఇటువంటి చిన్న చిన్న పల్లెలకుకూడా రోడ్డు వేయలేకపోవడం ఏమి న్యాయం?

కాగులపాడు గోడు

కాగులపాడు గ్రామం పరిస్థితి 'వానాకాలికి తిరుకట్టు వాగ ఫోట్టు' అన్నట్టు తయారౌతూందట. రోడ్డంతా గుంటలుగతుకులు ఇళ్ళలోనుండి వచ్చే మురుగునీటి రోడ్డే ఆశ్రయమిస్తున్నాయట. నాలుగు చినుకుల వానపడితే, రోడ్డన్నీ రొచ్చుగా, రొంపగా తయారవుతున్నాయట. రాత్రిపూట వీధిలైట్లు వెలగవట. చీకటిలో కాలు గుంటలో పడుతుందో, గోతిలో జారుతుందో తెలుసుకోవటం కష్టంగావుందంటున్నారు ఆ గ్రామస్తులు. పంచాయతీ ప్రభువులకు ఈగోడు వినిపిస్తుందా?

అనుమసముద్రానికి లైట్లు

అనుమసముద్రం గ్రామంలో కలెక్టరు శ్రీ బి. గోపాలరావు 25 తేదీ వీధి దీపాలు వెలిగించారు. హరిజనవాడ, అరుంధతీ పాలెంకుకూడా లైట్లు వేశారట. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టరు బి. సుందరరామిరెడ్డి అధ్యక్షతన చిన్న సభ ఏర్పాటు చేశారు. ఎం. పి. శ్రీ డి. కామాక్షయ్య, ఆత్మకూరు సర్పంచ్ శ్రీ యానాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు బావి

ఆత్మకూరు టౌన్‌లో ఒక బావివుంది దీన్ని కందరబావి అని పిలుస్తారట. దాదాపు 8 వందల కుటుంబాలకు మంచినీటికి ఇదే ఆధారం. అయితే నీరు తోడుకోవడానికి ఈ బావికి గిలకలేదట. ఆ చుట్టు ప్రక్కల లైటుకూడా లేదట. రాత్రిపూట నీరు తెచ్చుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారట. పంచాయతీ ప్రభువులకు ఎన్నిమార్లు మొరపెట్టుకొన్నా, చెవిటి శంఖానొత్తే వుందని మాలి లేఖరి వాపోతున్నాడు.

నాలుగు మినీ మంచినీటి పథకాలు

జిల్లాలో నాలుగు మినీ మంచినీటి పథకాలకు ప్రభుత్వం ఆమోదం తెల్పింది. సౌత్ మోపూరు, శ్రీ కొలను, మహిమలూరు, తరణవాయి గ్రామాలలో వీటిని ఏర్పాటు చేస్తారు. వీటికి ఒక్కొక్కదానికి 60 వేలు ఖర్చవుతుంది మార్చినాటికి పని పూర్తి అవుతుందట నమ్మండి.

బుచ్చి వయోజన విద్య

బుచ్చిరెడ్డిపాలెం లయన్స్ క్లబ్బువారు ఒక వయోజనవిద్యా కేంద్రం నెలకొల్పారు. దీనికి కావల్సిన వసతి శ్రీ మేనకూరు రాధ కృష్ణారెడ్డి సమకూర్చారు. శ్రీ సి. హెచ్ రామకృష్ణయ్య ఈ 'పెద్దల పాఠశాల'లో అధ్యాపకుడిగా వ్యవహరిస్తారు.

HIGH Lights
ELECTRICAL DRY CLEANERS & DYERS.

1. పరిశుభ్రతతో సకాలములో డెలివరీ 2. ఆర్డినరీ రెండురోజులు
3. అర్జంట్ ఒకరోజు 4. స్పెషల్ 6 గంటలు 5. బెనారస్, పట్టు
చీరలు ఇస్త్రీలేకుండా స్పెషల్ పాలిష్‌చేయబడును.

ఒకసారి దయచేయండి. మా పనితనం మీకే తెలియగలదు

"హైలైట్స్" ఎలక్ట్రికల్ డ్రైక్లీనర్స్

క్రొత్తహాలు సెంటరు ఎదురు — నెల్లూరు

ఇండ్లప్లాట్లు

దర్గామిట్ట శ్రీ వెంకటేశ్వర కల్యాణమండపానికి ఎదురుగా ట్రంకు రోడ్డు తూర్పువైపువున్నవి. మంచినీరు కలవు. పునాది ఎక్కువ తీయకుండానే యిల్లు కట్టుకొనవచ్చును. వలయువారు క్రిందివారిని సంప్రదించండి.

రేపూరు సుబ్రహ్మణ్యం
బిల్డింగు సర్వేయరు
దర్గామిట్ట - నెల్లూరు-3.

ఖాళీస్థలము
అమ్మబడును

సరస్వతినగర్‌లో (ఎ. సి. నగర్‌వద్ద) (Near Poultry Farms) 80 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును

వివరములకు:
సవితా ఎంపోరియం
టౌన్‌హాలు ఎదుట, నెల్లూరు.

Xth Class విద్యార్థులకు
మంచి అవకాశము

EASY EXAMINER for Xth English 1979 New Model Test Papers fully solved by B.Ramasubbaiah MABT., Lecturer in English Retd., Rs. 3-50 For Copies

SAVITHA EMPORIUM
Opp. Town Hall, Nellore.
మరియు అన్ని పుస్తకముల షాపులలో దొరకును.

విల్లీస్ వ్యాన్

1963 మోడల్ — APN4572
మంచి కండిషన్‌లో వున్నది, అమ్మబడును.
—వివరములకు—
సరాబు సుబ్బారావు
5/60, వస్త్రాలవీధి, నెల్లూరు.
ఫోన్: 566

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మండపాలవీధిలో, సుందరగిరివారివీధి 14/48 నెం ఖాళీ స్థలముగా సహా అన్ని వసతులున్న 13 అంకణాల పెంకుటిల్లు, బాలాజీనగర్‌లోయున్న మూడు దఫాలు అమ్మబడును. కావలసినవారు ఈ క్రింది అడ్రసుతో సంప్రదించవలెను.

ఆర్. వి. కృష్ణయ్య
సంతరగిరివారి వీధి, నెల్లూరు.

వెంకటగిరి గ్రామపంచాయతి

టెండరు నోటీసు

వెంకటగిరి గ్రామ పంచాయతీ యందు తూర్పు, దక్షిణము ఉత్తరపు వీధులలో తారు రోడ్డువేయుట ఎస్టిమేటు రు. 20,000/- ను. 50 శాతము నగరాభివృద్ధి కార్యక్రమము క్రింద మంజూరుచేసిన పనికి టెండర్లు వెంకటగిరి గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే తే 14-2-79 ది బుధవారము సాయంత్రం 4 గంటలవరకు అందుకొనబడును. అదే దినము 4-30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు ధరావత్తు రు 1000/- లు చెల్లించి రసీదు జతపరచవలయును.

టి. వి. రమణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గూడూరు డి. ము. వారి కోర్టులో

E P 79/77 OS 163/74

వి. సుబ్బారాయుడు — డి హో.
వల్లా లక్ష్మమ్మ (Died) వల్లా సుధాకర్, వల్లా గోపాలు — జె డి.లు

యీ నెంబరు డిక్రీ బాకీ వసూలుకు జె డి.లు బాలాను యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పైకోర్టువారిచే 1-3-79 తేదిన పగలు 11 గంటల నుండి బహిరంగముగా వేలం వేయబడును.

..షెడ్యూలు—

నెల్లూరు రి. డి గూడూరు సబ్ రిజిస్ట్రేషన్‌లో చేరిన తూర్పు గూడూరుకు సంబంధి బి, గూడూరు టౌన్ మున్సిపల్ ఏరియాకు సంబంధించిన డోరు నెం 85, వార్డు నెం. 12, Asst. No. 4984A, సుమారు 16 అంకణములు ఖాళీస్థలము యిల్లు, వరండా వగైరాలు—

హద్దులు తూర్పు కె. రాజేశ్వరరావు యిల్లు, పడమర టి చిన్నమ్మ యిల్లు, ఉత్తరం మున్సిపల్ రోడ్డు, దక్షిణం కె రాజేశ్వరరావు యిల్లు యీ మధ్యవున్న యిల్లు— పోటు 2 అంకణములు, రూము 1 అంకణము. ముందు వరండా, వరండా ప్రక్కన పడమరవైపు రూము వుసూరు 7 అంకణములు, ఉత్తరం ఖాళీ స్థలం, దక్షిణం రేకుల షెడ్డు మొత్తం 6 అంకణములు మొత్తం 16 అంకణములు.

అమినా విలువ 10,000
డి. హో. విలువ 5,000

వి. వీరాస్వామినాయుడు
డి. హో. అడ్వకేటు

ప్రకటన

నెల్లూరు టౌన్ రంగనాయకులపేటలో పాత డోరు నెం 8/82 రు గల మిద్దెఇల్లు మా నాన్నగారు లేట్ వెన్నెలకంటి కృష్ణమూర్తి గారు 25-7-75 తేదీన వ్రాసిన వీలునామా ప్రకారం నా కుమారుడైన వెంకటసుబ్బారావుకు సంక్రమింప చేసియున్నారు. ఆతని భార్య అయిన శ్రీమతి సరోజిని గాని, ఆమె మైనరు కుమార్తెలు యిద్దరికి గాని సంక్రమింపచేయలేదు. సదరు శ్రీమతి సరోజ జీవిత పర్యంతం సదరు యింటిలో నివసించుటకు మాత్రము హక్కు కలుగచేసియున్నారు ఇట్టి పరిస్థితులలో సదరు శ్రీమతి సరోజ ఆ యిల్లును అమ్ముటకు ప్రయత్నించుచున్నది. కనుక ఎవరైనా ఆమె వద్ద విక్రయము కాని ఇతర ఏవిధమైన పరాధీనములుగాని చేసికొనినచో వారికి సదరు యింటిలో ఏలాటి హక్కు సంక్రమించబోదని యిందుమూలముగా తెలియచేయడమైనది.

వెన్నెలకంటి రాఘవరావు
7/17, రంగనాయకులపేట, నెల్లూరు.

నెల్లూరు ప్రిన్సిపల్ డి. ము. కోర్టులో

E.P. 354/74 O.S. 207/61

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —పిటిషనరు
టి మునిస్వామి వగైరా — రెస్పాండెంట్లు

యీ నెంబరు డిక్రీ బాకీగాను రెస్పాండెంట్లు బాలాను నెల్లూరు టౌను వార్డు నెం. 15. డోరు నెం. 54 రు జంగాలదిబ్బ సుబేదారుపేటలోని యిల్లు స్థలము పైకోర్టు వద్ద తే 19-2-79 దిన వేలము వేయబడును.

డిక్రీబాకీ విలువ రూ. 2500/-లు.
అమీనా విలువ రూ. 6000/-లు.

టి. సుందరరామిరెడ్డి
పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు ప్రిన్సిపల్ డి. ము. కోర్టులో

E.P.77/68 O.S. 107/57

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —పిటిషనరు
నత్తనల్లి వెంకయ్య వగైరా —రెస్పాండెంట్లు

యీ నెంబరు డిక్రీ బాకీగాను రెస్పాండెంట్లు బాలాను నెల్లూరు టౌను వార్డు నెం. 16, డోరు నెం. 884 రు రామమూర్తిపురంలోని యిల్లు స్థలము పైకోర్టు వద్ద తే 12-2-79 దిన వేలము వేయబడును.

డిక్రీబాకీ విలువ రూ. 4,000/-లు.
అమీనా విలువ రూ. 4000/-లు.

టి. సుందరరామిరెడ్డి
పిటిషనరు అడ్వకేటు.

ఉన్నమాట

(2వపేజీ కొరవ)

గలిగిన, మెప్పించుకోగలిగిన నేర్పువుంది, ఉన్నవున్నాయి; కాని ఇటీవల పనిభారం వల్ల వినే ఓర్పు, విన్నంతనే వేగవతని సహనం తగ్గుతున్నాయా అనిపిస్తుంది. అంతమాత్రమే!

ఈ సారి సమితి ఎన్నికలంటే జనరల్ ఎన్నికలతో సమానమే. అంటే లకారాలతో పని. కానవసర ఎన్నికలలో లక్షలు ఖర్చుపెట్టని అభ్యర్థి లేడు. ఆ పాట మూడు నాలుగు వరకు పోయింది. లక్షలో ఖర్చుపెట్టినవాడంటే పేదవాడి క్రింద లెక్క. లేవు సమితి అధ్యక్షుని ఎన్నికకు కనీసం అంతకావాలి. హరిజన గిరిజన బలహీనవర్గ నివాదానికి, ఈ మొత్తానికి పొత్తు కుదరదు. తప్పున్నవాళ్ళే అభ్యర్థిగా పెట్టాలి; అట్లా పెడితే అది ఇందిరా కాంగ్రెస్ కాదు. అభ్యర్థుల నిర్ణయంలో లేవు జనార్దనరెడ్డి ఎదుర్కొనబోయే సంకటస్థితి ఇది. అభ్యర్థిత్వానికై వచ్చే ఒత్తిడులతోను, ఇబ్బందులతోను, ఎవరినైనా అభ్యర్థులుగా నిర్ణయించండి, అదే పని లేదు-కాని యోగ్యతకు ప్రాధాన్యం ఇవ్వండి చదువు, పేదసాదలపట్ల సానుభూతి, అందరికీ అందుబాటు, నిజాయితీ, నీతివున్నవారిని వెతకండి. ఈ అర్హతలు లేని బలహీనవర్గీయుల్ని కంటే, అభిమానించే ధనవంతుడే మేలని నా అభిప్రాయం. అభ్యర్థిత్వాలకు దరఖాస్తులు పిలవండి; అందులోనుండి మంచివారిని ఎన్నుకోండి; బాగుంటుంది.

ఇందిరాకాంగ్రెస్ విద్రోహపుఅధ్యాయాన్ని ఎదుర్కోవలసి వుంటుంది; అది తప్పదు. దానికి సిద్ధపడే ముందుకు పోవలసి వుంటుంది.

జనతాపార్టీకి అభ్యర్థుల కొరతలేదు; సమాజంలో ఏ వర్గానికి చెందిన వారైనా కొదవలేదు; విద్రోహపు ప్రమాదంలేదు. ఈ విషయాల్లో అది ఇందిరాకాంగ్రెస్ కంటే అనుకూల పరిస్థితుల్లో వుందని చెప్పాలి. ఈపార్టీకూడా ఒకస్థానం అభ్యర్థిత్వంలో దిక్కును ఎదుర్కోవలసి వస్తుందా? ఉండదుఅని చెప్పలేము!

మార్క్సిస్టులు రెండు సమితుల్లో మాత్రం పోటీచేసే అవకాశముంది. సి. పి. ఐ. ఏమిచేస్తుంది? ఇదీ రెండు నియోజక వర్గాల్లో పోటీచేయడానికి ప్రయత్నించవచ్చు; ఆ అవకాశముంది. సి. పి. ఐ., సి. పి. ఎం. పరస్పరం పోటీకి తలపడకుండా, ఒకరికొకరు సహకరించుకునే అంగీకారానికైనా వస్తారా? చూడాలి!

వ్యక్తిగతంగాకాని, గ్రూపుగా కాని రంగంలో దిగేవారుంటారా? స్వతంత్రులుగా ఎవరూ పోటీకిసాహసించడానికి లేదు. గ్రూపుగావుందా అంటే, ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయానంతరంకాని చెప్పలేము.

ఆనం సంజీవరెడ్డిగారు ఏ వైఖరి వహిస్తారు? నల్లపరెడ్డిగారు ఏమిచేస్తారు? వెంకటగిరిరాజాలు ఏదారి తొక్కుతారు? పెళ్ళకూరు ఏ ఆలోచనలో వున్నారు?- సమితి ఎన్నికలకు జనవర్నికూడా ప్రశ్నలే! ఎన్నికలలోనూ కాంగ్రెస్‌కు రెండూ ఒకటైతే, ఆ ప్రభావం నేటి ఆలోచనలకు అంతరాయంగా వుండబోతుందా? ఈ సమస్య ఒకటుంది. కావలసినంత టైం వుంది; తీరిగ్గా, వారం వారం చర్చించుకుందాం.

ఏప్రెల్‌లో జరిగే సమితి ఎన్నికల కంటే, మేలో, జూలైలోనో జరగబోయే జిల్లాపరిషత్తు అధ్యక్షత్వాలను గూర్చిన వదంతులే ఎక్కువగా వున్నాయి. అసలు మన జి. ప. రిజర్వుడవుతుందా? జనరల్‌గానే వుంటుందా అనేది ఇంతవరకు తేలలేదు. రిజర్వుడు కాబోతుందనే పూహతోనే చాలమంది పెద్దికొడుకులు వ్యయంచేయడానికి సిద్ధమవుతున్నట్లున్నారు.

జి. ప. అధ్యక్షత్వం విషయంలో పుకార్లవేగం కార్యకర్తలకంటే ఎక్కువగా వుంది. ఒక పార్లమెంటుసభ్యుడు నేరుగా ఇందిరాగాంధీనుండి హుకుం జారీచేయించుకుంటాడని; ఒక మాజీ శాసనసభ్యుడు శ్రీ వెంగళరావు ఆశీర్వాదం పొందుతాడని వదంతులు వ్యాప్తిలో వున్నాయి. చెన్నారెడ్డిగార్ని, అంటే జనార్దనరెడ్డిని, వేధించే అభ్యర్థులు ఒకరికంటే ఎక్కువగా వుండొచ్చు; రిజర్వుడయితేనేకాదు; జనరల్ అయినా!

పొద్దుపోయింది; ఈవ్యాఖ్యానానికి సెలవు! ★

జనవాణి

(8వ పేజీ కొరవ)

వ్వారు కందక్టరు. డిపోలో విచారిస్తే, హైదరాబాదు నుండి టిక్కెట్లు రాలేదని రెడీమేడ్ సమాధానం ఇచ్చారు. ఎంత అన్యాయమో చూడండి. టిక్కెట్లు తెప్పించకపోవడం సిబ్బంది పొరపాటు. తమ తప్పు కప్పిపుచ్చుకోవడానికి ప్రయాణీకుల నెత్తిన జరిమానా వేయడం ఎక్కడి న్యాయం?

- వెలికంటి వెంకటరత్నం

సౌత్‌మోపూరు ★

మేము-మీరు

(8వ పేజీ కొరవ)

హరిజనులు ఈ నాడు తమ హక్కులకోసం ధైర్యంగా ముందుకువచ్చి పోరాడుతున్నారు.

అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాతల్లో, దేశ పాలనావ్యవస్థను తీర్చిదిద్దిన మహానుభావులలో ఆయన ఒకరు. ఆయనను కేవలం దళితవర్గాల నాయకుడుగా భావించి ఆరాధించడం ఆయన్ను అవమాన పర్చడమే. అటువంటి దృక్పథాలవల్ల సమాజంలోని కొన్ని వర్గాల వారిలో అంబేద్కర్‌పై వున్న గౌరవాభిమానాలు సన్నగిల్లుతాయి.

ఒంగోలు —పి. పెంచలయ్య

ఇటీవలి ప్రదేశాల్లో యువతరం అంబేద్కర్‌మీద అభిమానం, భక్తి ప్రదర్శిస్తున్నా, అంటరానితనాన్ని రూపుమాపడానికి అర్థశతాబ్దం క్రితమే ఉద్యమం నడిపి, ప్రపంచ ప్రజలచేత మహాత్ముడుగా గుర్తింపబడిన గాంధీజీతో ఆయన్ను పోల్చడం సబబా?

అసలు కుల ప్రాతిపదిక మీద రాయితీలు సహాయాలు జరగడమే అనర్థమైంది. సమాజంలో ధనికులు నిర్ధనికులు అన్న రెండు వర్గాలు తప్ప, కులాలవారీగా పేదరికం లేదు. కాబట్టి ప్రభుత్వం ఇచ్చే సహాయంలో కుల ప్రసక్తి లేకుండా, పేదలందరికీ సాయం అందచేసినప్పుడే ఈ వైషమ్యాలే వుండేవికావు.

'దళితుల'మని చెప్పుకునేవారు తమలోని కులభేదాలు తొలగింపుతో గల్గుతున్నారా అన్నది నా ప్రశ్న! వారిలో ఒకరంటే ఒకరికి పడదు; ఒకరింటికొకరు పచ్చి వెళ్ళేవారు కూడా కాదు. తమకంటే గొప్పకులాలని వేరినైతే తాము అనుకుంటున్నారో వారితో సంబంధాలేర్పరచుకొని సంఘసంస్కర్తలనిపించుకోవాలని 'తక్కువకులం' కన్య పెళ్ళివాడే ఆమోదించలేకున్నారు. క్రైస్తవమతానికి మారిన హరిజనుడు హరిజనుడను తక్కువగా చూస్తున్నాడు.

కులాలు పోవాలంటే అందరిలోనూ మార్పు రావాలి-హరిజనులలోకూడా!

మద్రాసు — ఎన్. ఆర్. రెడ్డి

హరిజన, హరిజనేతరుల మధ్య రగులుకొన్న విద్వేషాగ్నికి ప్రధానకారణం రాజకీయనాయకుల స్వార్థం, అవకాశవాదం. హరిజనుల అభివృద్ధిపేర ఇతర వర్గాల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేయడం ఘోరం. హరిజనులతోపాటు, ఇతరకులాలకు చెందిన పేదవారికికూడా అభివృద్ధి చేకూర్చే బాధ్యత ప్రభుత్వంమీద వుంది.

నెల్లూరు —పి. రవీంద్రరెడ్డి ★



Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A.P.).